Enter the Registered Number

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

Series
వర్గము
**A**

# GS/OE/600

A

## 2026
## Paper – I
## General Studies & Mental Ability
(English & Telugu Versions)

Question Booklet Sl. No.
1081293

Time : **150** Minutes
సమయము : **150** నిమిషములు

Max. Marks : **150**
మొత్తం మార్కులు : **150**

**నిర్దేశములు (Instructions in English – Next Page)**

1. ప్రశ్న పత్రములో **150** ప్రశ్నలున్నవి, ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించబడినది. ప్రతి తప్పు సమాధానానికి 1/3 మార్కు తగ్గించడం జరుగుతుంది.

2. ప్రశ్న పత్రం ఇంగ్లీషులో తయారుచేయబడి తెలుగు భాషలోకి అనువదించబడింది. **సమాధాన పత్రం మదింపు చేయునపుడు ఇంగ్లీషు ప్రశ్న పత్రం ప్రామాణికముగా తీసుకొనబడును.**

3. ప్రశ్న పత్రములో అన్ని ప్రశ్నలు ముద్రింపబడినవో లేవో చూసుకొనవలెను. ప్రశ్న పత్రములో గాని, OMR సమాధాన పత్రములో గాని ఏదైనా లోపమున్నచో దాని స్థానములో వేరొకదానిని వెంటనే తీసుకొనవలెను. OMR సమాధాన పత్రములో రెండు కాపీలు కలవు. వాటిని విడదీయరాదు. మొదటి కాపీలో పెట్టిన గుర్తులు రెండవ కాపీలో కూడా వస్తాయి. మొదటి కాపీ (ఒరిజినల్) మూల్యాంకనం కోసం పంపబడును మరియు రెండవ కాపీని (నకలు) అభ్యర్థి తీసుకెళ్ళవచ్చు.

4. మీ యొక్క Registered Number ప్రశ్న పత్రము పై భాగములో వ్రాయవలెను. మొదటి పేజీ కుడివైపు పై మూలలో ప్రశ్న పత్రము యొక్క వర్గము Ⓐ అని గాని Ⓑ అని గాని Ⓒ అని గాని Ⓓ అని గాని ముద్రించబడినది. OMR సమాధాన పత్రము ఒకటవ (Side-1) కుడివైపు పై భాగములో పార్ట్ C నందు ప్రశ్నపత్రము యొక్క వర్గము Ⓐ Ⓑ Ⓒ Ⓓ లు ముద్రించబడినవి. **మీ ప్రశ్న పత్రము యొక్క వర్గమును, సమాధాన పత్రములోని సరియగు వృత్తమును బ్లూ/బ్లాక్ బాల్పాయింట్ పెన్నుతో రుద్ది నింపవలెను. జెల్ పెన్నులు/పెన్సిల్స్ ఉపయోగించకూడదు.**

**OMR సమాధాన పత్రంలో ప్రశ్న పత్రము యొక్క వర్గమును నింపు విధానము :**

ఉదా : మీ ప్రశ్న పత్రము యొక్క వర్గము **A** అయినచో, ఈ క్రింద చూపిన విధంగా నింపవలెను.

● Ⓑ Ⓒ Ⓓ

**మీ ప్రశ్న పత్రము యొక్క వర్గమును (Series), సమాధాన పత్రము ఒకటవ వైపున పార్ట్ C లో బ్లూ/బ్లాక్ బాల్పాయింట్ పెన్నుతో రుద్దకపోయినా లేక ప్రశ్న పత్ర వర్గము ఖచ్చితముగా తెలుసుకొనుటకు వీలు లేకుండా ఉన్నా, మీకు ఎటువంటి నోటీసు జారీ చేయకుండానే మీ సమాధాన పత్రము పరిగణించబడదు (Invalidated). దీనికి ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు.**

5. పర్యవేక్షకుని (Invigilator) యొక్క సంతకం, OMR సమాధాన పత్రం పై భాగములో నిర్దేశించిన స్థలములో పొందవలెను. సదరు పర్యవేక్షకుని సంతకం OMR సమాధాన పత్రంలో లేకపోయినచో అది **పరిగణించబడదు.**
6. ప్రతి ప్రశ్నకు నాలుగు సమాధానములు ఇవ్వబడినవి. అందులో సరియగు సమాధానము ఎన్నుకొని, దానిని OMR సమాధాన పత్రంలో కేటాయించబడిన వృత్తములలో ఒక వృత్తమును పూర్తిగా రుద్ది నింపవలెను. ఒకదానికన్నా ఎక్కువ వృత్తములను నింపినచో, ఆ సమాధానము **పరిగణించబడదు.** వృత్తమును పూర్తిగా రుద్ది నింపుటకు బ్లూ/బ్లాక్ బాల్పాయింట్ పెన్ను వాడవలెను. అనవసరపు మరకలు లేదా గుర్తులు పెట్టరాదు. OMR సమాధాన పత్రంలో ఎక్కడైనా **వైట్‌నర్/బ్లేడ్/ఎరేజర్/చాక్ పౌడర్ ఉపయోగించడం లేదా OMR సమాధాన పత్రంలో సమాధానాలను మార్చడానికి ఏవిధమైన దిద్దుబాటు చర్యలు చేసినా మొత్తం సమాధాన పత్రం పరిగణించబడదు.**

   **ఉదా :** ప్రశ్న యొక్క క్రమసంఖ్య **1** కి సమాధానం **(2)** అయినప్పుడు, దానిని ఈ క్రింది విధంగా గుర్తించవలెను.

   | 1 | ① | ● | ③ | ④ |
   |---|---|---|---|---|

7. OMR సమాధాన పత్రమును మడవటం గాని, చింపటం గాని, గీతలు గీయటం గాని, పిన్ చేయటం గాని లేదా ఏదైనా రఫ్ వర్క్ గాని చేసినచో, మీ OMR సమాధాన పత్రం **పరిగణించబడదు.**
8. సమాధానములను ప్రశ్నపత్రము పై **గుర్తించరాదు.** దీనిని అతిక్రమించినచో తీవ్రంగా పరిగణించబడుతుంది.
9. రఫ్ వర్క్ ను ప్రశ్న పత్రంలోని చివరి పేజీలో మాత్రమే చేయాలి. వేరే ఎక్కడా చేయరాదు.
10. కాలిక్యులేటర్లు, మ్యాథమెటికల్/లాగ్ టేబుల్స్, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ ఇన్‌స్ట్రుమెంట్స్ డిజిటల్ వాచీలు మొదలైన ఏ రకమైన ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష హాల్‌లోకి తీసుకొని రాకూడదు. ఆ విధమైన పరికరాలను కలిగి ఉన్నట్లైతే దానిని చీటింగ్‌గా పరిగణించి, కఠినమైన చర్య తీసుకోబడును.
11. G.O. Ms. No. 385, GA (Ser.A) Dept., dt: 18/10/2016 ప్రకారం, ఏ అభ్యర్థి అయినా చీటింగ్/కాపీ మొదలగునవి చేయడానికి ప్రయత్నించినట్లైతే వారు అభియోగము (పోలీసు కేసు) మరియు బహిష్కరణకు గురి అవుతారు.
12. పరీక్ష హాలులో అభ్యర్థులు పరీక్ష పూర్తి అయ్యే వరకు (2½ గంటలు) ఉండవలెను. ఏ అభ్యర్థి గాని పరీక్ష మధ్యలో ఎట్టి పరిస్థితులలోనూ బయటకు పంపబడరు.
13. పరీక్ష హాలును వదిలి వెళ్ళునపుడు, అభ్యర్థి తన OMR సమాధాన పత్రం పైనున్న పత్రము (ఒరిజినల్) ను అక్కడ ఉన్న పర్యవేక్షకునికి (Invigilator) ఇచ్చి, రెండవ OMR సమాధాన పత్రంను (నకలు) తీసుకొని వెళ్ళవచ్చును. OMR సమాధాన పత్రం (Original) ను వెంట తీసుకొనివెళ్ళినచో క్రిమినల్ నేరంగా పరిగణించబడును.

## INSTRUCTIONS

1. The Question Paper contains **150** questions. Each question carries 1 mark. For each wrong answer 1/3rd mark will be deducted.
2. The Question Paper is set in English and translated into Telugu language. **The English version will be considered as the authentic version for valuation purpose.**
3. Please check the Question Paper and ensure that it contains all the questions. If you find any defect in the Question Paper or OMR Answer Sheet, please get it replaced immediately. The OMR Answer Sheet is in duplicate. Do not separate the copies. The markings on the first page will automatically come on the second copy also. The first copy (Original) will be retained for evaluation and the second copy (Duplicate) can be taken by the candidate.

4. Write your Registered Number on the top of the Question Paper. On the right hand corner of the first page, the Question Paper Series is printed as Ⓐ or Ⓑ or Ⓒ or Ⓓ. On the OMR Answer Sheet, Side-1 at the right top corner at Part C, the Question Paper Series is printed as Ⓐ Ⓑ Ⓒ Ⓓ. **Darken the appropriate circle, as per your Question Paper Series with Blue/Black Ball point pen. Gel pens/pencils are not allowed.**

   **Example to fill up the Question Paper Series on the OMR Answer Sheet**

   If your Question Paper Series is **A**, please fill as shown below :

   ● Ⓑ Ⓒ Ⓓ

   ***If you have not marked the Question Paper Series on the OMR Answer Sheet, Side-1 at Part C with blue/black ball point pen, or marked in a way that it leads to discrepancy in determining the exact Question Paper Series, then your Answer Sheet will be invalidated without any further notice. No correspondence will be entertained in the matter.***

5. Please get the signature of the Invigilator affixed in the space provided at the top of the OMR Answer Sheet. The OMR Answer Sheet without the signature of the Invigilator will be **invalidated**.

6. Each question is followed by 4 answer choices. Of these, you have to carefully select one correct answer and mark it on the OMR Answer Sheet by completely darkening the appropriate circle for the question. If more than one circle is darkened, the answer will not be valued at all. Use Blue or Black Ball point pen to make thick mark to fill the circle completely. Make **no** other stains or marks. Using **Whitener/Blade/Eraser/Chalk Powder anywhere on the OMR Answer Sheet or any kind of tampering to change the answers on OMR Answer Sheet will lead to invalidation of the entire OMR Answer Sheet.**

   **e.g.** : If the answer for Question No. **1** is Answer choice **(2)**, it should be marked as follows :

   1 | ① | ● | ③ | ④ |

7. Do **not** fold, tear, wrinkle, tie, staple, do any rough work or make any stray marks on the OMR Answer Sheet. Otherwise your OMR Answer Sheet will be **invalidated**.

8. Do **not** mark answer choices on the Question Paper. Violation of this will be viewed seriously.

9. Rough work may be done on the last page of the Question Paper only. It should not be done anywhere else.

10. Any type of Electronic Devices such as Calculators, Mathematical/Log Tables, Mobile Phones, Bluetooth instruments, Digital Watches etc., should not be brought into the Examination Hall. If found in possession of such devices, it will be considered as cheating and strict action taken.

11. As per G.O. Ms. No. 385, GA (Ser.A) Dept., dt: 18/10/2016, if any candidate attempts to use any means to cheat/copy etc., he/she is liable for prosecution (Police Case) and debarment.

12. Candidates should stay in the Examination Hall till expiry of Full Time i.e. 2½ Hours. No candidate shall be allowed to leave the Hall in the middle of the examination under any circumstances.

13. Before leaving the examination hall, the candidate should hand over the OMR Answer Sheet top sheet (Original) to the Invigilator and carry the bottom sheet (Duplicate) for his/her record. Carrying away Original OMR Answer Sheet will be a criminal offence.

1. Which city is set to establish India's 1st Quantum Computing Valley by January 2026 ?

(1) Bangalore (2) Amaravati (3) New Delhi (4) Mumbai

జనవరి 2026 నాటికి భారతదేశంలో మొట్టమొదటి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీని ఏ నగరం స్థాపించనుంది ?

(1) బెంగళూరు (2) అమరావతి (3) న్యూఢిల్లీ (4) ముంబై

2. Which of the following State recently decided to implement e-voting through an Android based mobile application ?

(1) Tamil Nadu (2) Kerala (3) Andhra Pradesh (4) Bihar

ఇటీవల ఏ రాష్ట్రం ఆండ్రాయిడ్ ఆధారిత మొబైల్ అప్లికేషన్ ద్వారా ఇ-ఓటింగ్‌ను అమలు చేయాలని నిర్ణయించింది ?

(1) తమిళనాడు (2) కేరళ (3) ఆంధ్రప్రదేశ్ (4) బీహార్

3. Khichan and Menar wetlands, recently seen in news are located in which State ?

(1) Tamil Nadu
(2) Maharashtra
(3) Rajasthan
(4) Himachal Pradesh

ఇటీవల వార్తల్లో కనిపించిన ఖిచెన్ మరియు మేనార్ వెట్లాండ్స్ ఏ రాష్ట్రంలో ఉన్నాయి ?

(1) తమిళనాడు
(2) మహారాష్ట్ర
(3) రాజస్థాన్
(4) హిమాచల్ ప్రదేశ్

4. The World's tallest rail arch bridge i.e., Chenab Rail Bridge recently inaugurated by P. M. Narendra Modi is in which State ?

(1) Jammu and Kashmir
(2) Himachal Pradesh
(3) Ladakh
(4) Punjab

ప్రపంచంలోనే ఎత్తైన రైలు ఆర్చ్ వంతెన అంటే, చీనాబ్ రైలు వంతెనను ప్రధాని నరేంద్ర మోడీ ఏ రాష్ట్రంలో ప్రారంభించారు ?

(1) జమ్ము మరియు కాశ్మీర్
(2) హిమాచల్ ప్రదేశ్
(3) లడఖ్
(4) పంజాబ్

5. Recently an MoU for the Tapti Basin Mega Recharge Project was signed by which of the following States ?

(1) Rajasthan and Gujarat
(2) Maharashtra and Gujarat
(3) Madhya Pradesh and Maharashtra
(4) Maharashtra and Karnataka

ఇటీవల తప్తి బేసిన్ మెగా రీఛార్జ్ ప్రాజెక్ట్ కోసం ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన రాష్ట్రాలు

(1) రాజస్థాన్ మరియు గుజరాత్
(2) మహారాష్ట్ర మరియు గుజరాత్
(3) మధ్యప్రదేశ్ మరియు మహారాష్ట్ర
(4) మహారాష్ట్ర మరియు కర్ణాటక

6. Yashoda AI Initiative to enhance women's AI and Cybersecurity skills was launched by
   (1) Ministry of Women and Child Development
   (2) National Commission for Women
   (3) Ministry of Home Affairs
   (4) Ministry of IT

   మహిళల AI మరియు సైబర్ భద్రతా నైపుణ్యాలను పెంపొందించడానికి యశోద AI ను ప్రారంభించినవారు.
   (1) మహిళలు మరియు పిల్లల అభివృద్ధి మంత్రిత్వ శాఖ
   (2) జాతీయ మహిళా కమీషన్
   (3) హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ
   (4) ఐటి మంత్రిత్వ శాఖ

7. What was the revised coastline length of India announced by Ministry of Home Affairs ?
   (1) 11097.71 km (2) 11096.61 km (3) 11095.51 km (4) 11098.81 km

   హోం మంత్రిత్వ వ్యవహారాల శాఖ ప్రకటించిన భారతదేశ తీరప్రాంతం యొక్క సవరించిన పొడవు ఎంత ?
   (1) 11097.71 km (2) 11096.61 km (3) 11095.51 km (4) 11098.81 km

8. In July 2025, what was the initiative announced by P. M. Modi for digitisation of ancient manuscripts ?
   (1) Gyan Bharatham Mission (2) Gyan Manuscripts Mission
   (3) Digital Manuscripts Mission (4) Gyankosh Mission

   జూలై 2025 లో పురాతన మాన్యుస్క్రిప్ట్‌ల డిజిటైజేషన్ కోసం ప్రధానమంత్రి మోడీ ప్రకటించిన మిషన్ ఏమిటి ?
   (1) జ్ఞాన భారతం మిషన్ (2) జ్ఞాన్ మాన్యుస్క్రిప్ట్‌ల మిషన్
   (3) డిజిటల్ మాన్యుస్క్రిప్ట్‌ల మిషన్ (4) జ్ఞాన్‌కోష్ మిషన్

9. Recently which State declared August 07 as Sustainable Agriculture Day, to be observed annually in honour of M. S. Swaminathan ?
   (1) Madhya Pradesh (2) Maharashtra (3) Tamil Nadu (4) Karnataka

   ఇటీవల ఏ రాష్ట్రం ఆగస్టు 07 ను ఎం.ఎస్. స్వామినాథన్ గౌరవార్థం సుస్థిర వ్యవసాయ దినోత్సవంగా ప్రకటించింది ?
   (1) మధ్యప్రదేశ్ (2) మహారాష్ట్ర (3) తమిళనాడు (4) కర్ణాటక

10. The 'Thalliki Vandanam' Scheme offers an annual assistance of __________ per school going child.
    (1) Rs. 15,000 (2) Rs. 13,000 (3) Rs. 12,000 (4) Rs. 14,000

    'తల్లికి వందనం' పథకం పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి వార్షిక సహాయం ఎంత అందిస్తుంది ?
    (1) రూ. 15,000 (2) రూ. 13,000 (3) రూ. 12,000 (4) రూ. 14,000

**11.** Which team won the title of 2025 Women's Premier League ?

(1) Delhi Capitals
(2) Royal Challengers Bangalore
(3) Rajasthan Royals
(4) Mumbai Indians

2025 ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను గెలుచుకున్న జట్టు ?

(1) ఢిల్లీ క్యాపిటల్స్
(2) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
(3) రాజస్థాన్ రాయల్స్
(4) ముంబై ఇండియన్స్

**12.** Recently Government of India declared ____________ as Ayurveda Day.

(1) June 23
(2) July 23
(3) August 23
(4) September 23

ఇటీవల భారత ప్రభుత్వం ____________ ను ఆయుర్వేద దినోత్సవంగా ప్రకటించింది.

(1) జూన్ 23
(2) జూలై 23
(3) ఆగస్టు 23
(4) సెప్టెంబర్ 23

**13.** The World Economic forum 2025 met in Davos to discuss global co-operation in which area ?

(1) Space exploration
(2) Public health
(3) Sports diplomacy
(4) AI governance and climate change

2025 లో దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు, ఏ అంశానికి సంబంధించి ప్రపంచ దేశాల మధ్య సహకారాన్ని గురించి చర్చించింది ?

(1) అంతరిక్ష పరిశోధన
(2) ప్రజారోగ్యం
(3) క్రీడారంగ దౌత్యం
(4) కృత్రిమ మేధతో పాలన మరియు వాతావరణ మార్పు

**14.** Which two countries recently declared support for Venezuela amid US pressure on President Maduro ?

(1) India and Japan
(2) U. K. and France
(3) Brazil and South Korea
(4) China and Russia

ఇటీవల అమెరికాతో ఉద్రిక్తతల నడుమ వెనిజులా అధ్యక్షుడు మదురోకు మద్దతు తెలిపిన రెండు దేశాలు ఏవి ?

(1) భారతదేశం మరియు జపాన్
(2) యు.కే. మరియు ఫ్రాన్స్
(3) బ్రెజిల్ మరియు దక్షిణ కొరియా
(4) చైనా మరియు రష్యా

**15.** To put drug abuse in check, Government of Andhra Pradesh has set a special task force named

(1) Anti Drug Force (ADF)
(2) EAGLE
(3) OCTOPUS
(4) SANKALP

మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ________ అనే ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటుచేసింది ?

(1) డ్రగ్ వ్యతిరేక దళం (ADF)
(2) ఈగల్
(3) ఆక్టోపస్
(4) సంకల్ప్

16. The drum of a Photostat machine is made up of which one of the following elements ?
(1) Selenium (2) Aluminium (3) Barium (4) Magnesium
ఫోటోస్టాట్ యంత్రం యొక్క డ్రమ్ కింది వాటిలో దేనితో తయారు చేయబడింది ?
(1) సెలీనియం (2) అల్యూమినియం (3) బేరియం (4) మెగ్నీషియం

17. The common TV remote control makes use of which of the following waves ?
(1) Radio waves (2) Lasers (3) Infrared waves (4) Ultrasonic waves
సాధారణ టీవీ రిమోట్ కంట్రోల్ కింది వాటిలో ఏ తరంగాలను ఉపయోగించుకుంటుంది ?
(1) రేడియో తరంగాలు (2) లేజర్లు (3) ఇన్‌ఫ్రారెడ్ తరంగాలు (4) అల్ట్రాసోనిక్ తరంగాలు

18. Which one of the following bacteria present in the soil produces a peculiar smell if it rains on parched soil ?
(1) Diplomycetes (2) Staphymycetes (3) Streptomycetes (4) Micrococcus
ఎండిన మట్టినేలపై వర్షం పడితే నేలలో ఉండే కింది బ్యాక్టీరియాలలో ఏది విచిత్రమైన వాసనను వెదజల్లుతుంది ?
(1) డిప్లోమైసెట్స్ (2) స్టాఫిమైసెట్స్ (3) స్ట్రెప్టోమైసెట్స్ (4) మైక్రోకాకస్

19. Honey is sweeter than cane sugar or corn syrup. Which one of the following carbon sugars is responsible for this ?
(1) Dextrose (2) Levulose (3) Sucrose (4) Fructose
తేనె, చెరకు చక్కెర లేదా మొక్క జొన్న సిరప్ కంటే తియ్యగా ఉంటుంది. కింది వాటిలో ఏది దీనికి కారణమవుతుంది ?
(1) డెక్స్ట్రోస్ (2) లెవులోస్ (3) సుక్రోజ్ (4) ఫ్రక్టోజ్

20. Which gas is the most abundant in Sun ?
(1) Oxygen (2) Nitrogen (3) Helium (4) Hydrogen
సూర్యునిలో ఏ వాయువు ఎక్కువగా ఉంటుంది ?
(1) ఆక్సిజన్ (2) నైట్రోజన్ (3) హీలియం (4) హైడ్రోజన్

21. A sensitive magnetic field instrument can be effectively shielded from the external magnetic field by placing it inside which of the following materials ?
(1) Plastic Material
(2) Teak Wood
(3) Soft Iron of high permeability
(4) A metal of high conductivity
సున్నితమైన అయస్కాంత క్షేత్ర పరికరాన్ని బాహ్య అయస్కాంత క్షేత్రం నుండి సమర్థవంతంగా రక్షించడానికి, దానిని ఈ క్రింది పదార్థాలలో ఏ పదార్థం లోపల ఉంచవచ్చు ?
(1) ప్లాస్టిక్ పదార్థం
(2) టేకు చెక్క
(3) అధిక పారగమ్యత కలిగిన మృదువైన ఇనుము
(4) అధిక వాహకత కలిగిన లోహం

22. What is the principle behind thermocouple ?

(1) Joule effect (2) Thomson effect (3) Seebeck effect (4) Peltier effect

థర్మోకపుల్ కింది వాటిలో ఏ సూత్రంపై ఆధారపడి ఉంటుంది ?

(1) జూల్ ప్రభావం (2) థామ్సన్ ప్రభావం (3) సీబెక్ ప్రభావం (4) పెల్టియర్ ప్రభావం

23. Which of the following Gas is produced when Baking soda is heated ?

(1) Carbon monoxide
(2) Carbon dioxide
(3) Nitrogen
(4) Hydrogen

బేకింగ్ సోడాను వేడి చేసినప్పుడు కింది వాటిలో ఏది ఉత్పత్తి అవుతుంది ?

(1) కార్బన్ మొనాక్సైడ్
(2) బొగ్గుపులుసు వాయువు
(3) నత్రజని
(4) ఉదజని

24. Which of the following is used as a moderator in the nuclear reactor ?

(1) Plutonium (2) Graphite (3) Thorium (4) Berilium

అణు రియాక్టర్‌లో ఉపయోగించే మోడరేటర్ పేరు ఏమిటి ?

(1) ప్లూటోనియం (2) గ్రాఫైట్ (3) థోరియం (4) బెరిలియం

25. The combination of which of the following processes results in the formation of a rainbow ?

(1) Dispersion and Total Internal Reflection
(2) Dispersion and Absorption
(3) Refraction and Scattering
(4) Dispersion and Focussing

కింది ప్రక్రియలలో దేని కలయిక వల్ల ఇంద్రధనుస్సు ఏర్పడుతుంది ?

(1) విక్షేపణం మరియు సంపూర్ణ అంతర్గత పరావర్తనం
(2) విక్షేపణం మరియు శోషణ
(3) వక్రీభవనం మరియు వికీర్ణం
(4) విక్షేపణం మరియు కేంద్రీకరణ

26. Which among the following consume least time to perform calculations ?

(1) Fugaku
(2) Summit
(3) Sycamore
(4) PARAM Siddhi

కింది వాటిలో గణనలను చేయడానికి అతి తక్కువ సమయం తీసుకునేది ఏది ?

(1) ఫుగాకు
(2) సమ్మిట్
(3) సైకామోర్
(4) పరమ్ సిద్ధి

27. Digiboxx an alternative to google drive, provides 20 GB of free cloud storage was launched by

(1) Facebook (2) NITI Aayog (3) C-DAC (4) Amazon

గూగుల్ డ్రైవ్‌కు ప్రత్యామ్నాయంగా 20 GB ఉచిత క్లౌడ్ స్టోరేజ్‌ను అందించు డిజిబాక్స్ (Digiboxx) ను, కింద వాటిల్లో ఎవరు ప్రారంభించారు ?

(1) ఫేస్‌బుక్ (2) నీతి ఆయోగ్ (3) సి–డాక్ (4) అమెజాన్

**28.** Which of the following is equal to One Byte ?

(1) String of four bits
(2) String of eight bits
(3) String of twelve bits
(4) String of sixteen bits

కింది వాటిలో ఒక బైట్‌కు సమానం ఏది ?

(1) నాలుగు బిట్‌ల స్ట్రింగ్
(2) ఎనిమిది బిట్‌ల స్ట్రింగ్
(3) పన్నెండు బిట్‌ల స్ట్రింగ్
(4) పదహారు బిట్‌ల స్ట్రింగ్

**29.** Out of the following who has devised the logical operators AND, OR and NOT ?

(1) George Boole (2) Charles Babbage (3) Hermen Hollerith (4) Vannever Bush

ఈ క్రింది వారిలో AND, OR మరియు NOT అనే లాజికల్ ఆపరేటర్లను ఎవరు రూపొందించారు ?

(1) జార్జ్ బూల్ (2) చార్లెస్ బాబేజ్ (3) హెర్మెన్ హోలెరిత్ (4) వాన్నెవర్ బుష్

**30.** If we completely remove the decomposers from an ecosystem, their functioning will be adversely affected because

(1) Herbivores will not receive solar energy
(2) Energy flow will be blocked
(3) The rate of decomposition will be very high
(4) Mineral movement will be blocked

ఒక పర్యావరణ వ్యవస్థ నుండి కుళ్ళిపోయే వాటిని పూర్తిగా తొలగిస్తే, వాటి పనితీరు ప్రతికూలంగా ప్రభావితమవుతుంది ఎందుకంటే

(1) శాకాహారులు సౌరశక్తిని పొందలేవు
(2) శక్తి ప్రవాహం నిరోధించబడుతుంది
(3) కుళ్ళిపోయే రేటు చాలా ఎక్కువగా ఉంటుంది
(4) ఖనిజ కదలిక నిరోధించబడుతుంది

**31.** Which of the following channels of sea separates India and Srilanka ?

(1) Palk strait (2) Bering strait (3) Gulf strait (4) Malacca strait

ఈ క్రింది వాటిలో ఏ సముద్రపు జలసంధి భారత శ్రీలంకలను వేరు చేస్తున్నది ?

(1) పాక్ జలసంధి (2) బేరింగ్ జలసంధి (3) గల్ఫ్ జలసంధి (4) మలక్కా జలసంధి

**32.** Which Himalayan part is lying between the Kali and Teesta River ?

(1) Assam Himalayas
(2) Punjab Himalayas
(3) Nepal Himalayas
(4) Kashmir Himalayas

కాళి మరియు తీస్తా నదుల మధ్య ఏ హిమాలయాల భూభాగము ఉన్నది ?

(1) అస్సాం హిమాలయాలు
(2) పంజాబ్ హిమాలయాలు
(3) నేపాల్ హిమాలయాలు
(4) కాశ్మీర్ హిమాలయాలు

33. Which river of the following is South based tributary of the River Ganga ?

(1) Ghaghara (2) Gandak (3) Kosi (4) Betwa

ఈ క్రింది నదులలో ఏది గంగానది దక్షిణ ఆధారిత ఉపనది ?

(1) ఘాగ్రా (2) గండక్ (3) కోసి (4) బెట్వా

34. What is the objective of 'National River Conservation Plan' ?

(1) To improve the water quality of the river

(2) To improve the length of the river

(3) To improve the greenness of the river

(4) To improve the flow condition of the river

జాతీయ నదీ పరిరక్షణ ప్రణాళిక లక్ష్యం ఏమిటి ?

(1) నది యొక్క నీటి నాణ్యతను మెరుగుపరచడం

(2) నది యొక్క పొడవును మెరుగుపరచడం

(3) నది యొక్క పచ్చదనాన్ని మెరుగుపరచడం

(4) నది యొక్క పారుదల స్థితిని మెరుగుపరచడం

35. Which of the following is not a major control of the climate ?

(1) Latitude (2) Altitude

(3) Distance from sea (4) Distance from river

ఈ క్రింది వాటిలో శీతోష్ణస్థితిని నియంత్రించనిది ఏది ?

(1) అక్షాంశం (2) ఎత్తు

(3) సముద్రం నుండి దూరం (4) నది నుండి దూరం

36. During which year Wildlife Protection Act was implemented in India ?

(1) 1982 (2) 1972 (3) 1992 (4) 1962

భారతదేశంలో ఏ సంవత్సరం వన్యప్రాణి సంరక్షణ చట్టం అమలు చేయబడింది ?

(1) 1982 (2) 1972 (3) 1992 (4) 1962

**37.** Which of the following Indian State is having Red laterite soils ?

(1) Andhra Pradesh (2) Uttar Pradesh (3) Punjab (4) Haryana

ఈ క్రింది ఏ భారతదేశ రాష్ట్రం రెడ్ లేటరైట్ నేలలను కలిగి ఉన్నది ?

(1) ఆంధ్రప్రదేశ్ (2) ఉత్తరప్రదేశ్ (3) పంజాబ్ (4) హర్యాన

**38.** In which State of India Corbet National Park is located ?

(1) Andhra Pradesh (2) Uttarakhand (3) West Bengal (4) Madhya Pradesh

కార్బెట్ జాతీయ పార్క్ భారతదేశంలోని ఏ రాష్ట్రములో విస్తరించింది ?

(1) ఆంధ్రప్రదేశ్ (2) ఉత్తరాఖండ్ (3) పశ్చిమబెంగాల్ (4) మధ్యప్రదేశ్

**39.** Who proclaimed that 'dams' are the 'temples of modern India' ?

(1) Indira Gandhi (2) Narendra Modi

(3) Atal Bihari Vajpayee (4) Jawaharlal Nehru

"డ్యామ్‌లు ఆధునిక భారతదేశపు దేవాలయాలు" అని ప్రకటించినదెవరు ?

(1) ఇందిరా గాంధి (2) నరేంద్ర మోడి

(3) అటల్ బిహారి వాజ్‌పేయి (4) జవహర్‌లాల్ నెహ్రూ

**40.** What is the name of shifting cultivation in Bastar District of Chhattisgarh ?

(1) Jumming (2) Pamlou (3) Dipa (4) Ladang

స్థల మార్పిడి వ్యవసాయమును ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బస్తర్ జిల్లాలో ఏమని పిలుస్తారు ?

(1) ఝుమింగ్ (2) పామ్‌లౌ (3) దీపా (4) లడాంగ్

**41.** Rat-Hole mining means

(1) Mining by the government permission (2) Mining by the family members

(3) Mining by the outsiders (4) Mining by the foreigners

రాట్-హోల్ మైనింగ్ అంటే ?

(1) ప్రభుత్వ అనుమతితో మైనింగ్ చేయడం (2) కుటుంబ సభ్యులచే మైనింగ్ చేయడం

(3) ఇతరులచే మైనింగ్ చేయడం (4) విదేశీయులచే మైనింగ్ చేయడం

**42.** Which of the following region of India is ideal for utilising Tidal Energy ?

(1) Gulf of Khambhat
(2) Gulf of Mannar
(3) Gulf of Aden
(4) Gulf of Panay

ఈ క్రింది వాటిలో ఏ ప్రాంతం భారతదేశంలో టైడల్ శక్తిని ఉపయోగించడానికి అనువైన ప్రాంతం ?

(1) ఖంభాట్ గల్ఫ్
(2) మన్నార్ గల్ఫ్
(3) ఏడెన్ గల్ఫ్
(4) పనయ్ గల్ఫ్

**43.** The longest river flowing in Andhra Pradesh is

(1) Krishna
(2) Pennar
(3) Tungabhadra
(4) Godawari

ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహించే అత్యంత పొడవైన నది ఏది ?

(1) కృష్ణా
(2) పెన్నా
(3) తుంగభద్ర
(4) గోదావరి

**44.** The main source of irrigation in Andhra Pradesh is

(1) Canals
(2) Tanks
(3) Wells
(4) Tube Wells

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయానికి ప్రధాన నీటి వనరులు ఏవి ?

(1) కాలువలు
(2) చెరువులు
(3) బావులు
(4) గొట్టపు బావులు

**45.** The Eastern ghats in Andhra Pradesh are best described as

(1) Continuous mountain range
(2) Young fold mountains
(3) Discontinuous and eroded hills
(4) Volcanic mountains

ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు కనుమలను ఈ విధంగా వర్ణించవచ్చు.

(1) అంతరాయంలేని పర్వతశ్రేణి (Continuous mountain range)
(2) యువ ముడత పర్వతాలు (Young fold mountains)
(3) అంతరాయం కలిగిన కోతకు గురైన పర్వతాలు (Discontinuous and eroded hills)
(4) అగ్ని పర్వతాలు (Volcanic mountains)

46. Which of these best describes the idea of sustainable development ?

(1) A model for development that focuses on industry growth and using resources for short-term profit.

(2) A idea first mentioned in the Brundtland Report in 1987, it is "development that meets the needs of the present generations without making it harder for future generations to meet their own needs".

(3) A plan put forward at the Stockholm Conference in 1972 that was solely focused on protecting wildlife.

(4) A plan from the UN to help poor countries become more globalized and open up their economies.

కింది వాటిలో ఏది సస్టైనబుల్ డెవలప్‌మెంట్ అనే భావనకు సరిగా అన్వయిస్తుంది ?

(1) తక్షణ ఆర్థిక లాభాల కోసం పరిశ్రమల వృద్ధి మరియు వనరుల వినియోగంపై దృష్టిపెట్టిన అభివృద్ధి నమూనా.

(2) 1987 లో విడుదలైన బ్రుండ్‌ట్లాండ్ నివేదిక (Brundtland Report) లో మొదట ప్రస్తావించబడిన భావన దీని నిర్వచనం : "ప్రస్తుత తరాల అవసరాలను తీర్చే అభివృద్ధి, కానీ భవిష్యత్ తరాలు తమ అవసరాలను తీర్చుకునే సామర్థ్యాన్ని తగ్గించకూడదు".

(3) 1972 లో జరిగిన స్టాక్‌హోమ్ కాన్ఫరెన్స్‌లో కేవలం వన్యప్రాణి సంరక్షణపై మాత్రమే దృష్టిపెట్టిన ప్రణాళిక.

(4) పేద దేశాలు గ్లోబలైజేషన్ దిశగా వెళ్లి తమ ఆర్థిక వ్యవస్థలను తెరవడానికి ఐక్యరాజ్యసమితి (UN) రూపొందించిన ప్రణాళిక.

47. The three main pillars of sustainable development are

(1) Political, Cultural and Economic

(2) Economic, Environmental and Social

(3) Industrial, Agricultural and Educational

(4) Technological, Ecological and Financial

సుస్థిర అభివృద్ధి యొక్క మూడు ప్రధాన స్తంభాలు ఇవి ఏవి ?

(1) రాజకీయ, సాంస్కృతిక మరియు ఆర్థిక

(2) ఆర్థిక, పర్యావరణ మరియు సామాజిక

(3) పారిశ్రామిక, వ్యవసాయ మరియు విద్యా

(4) సాంకేతిక, పర్యావరణ మరియు ఆర్థిక

48. What does the Precautionary Principle mean in environmental protection ?

(1) We should act to protect the environment only after full scientific proof of damage

(2) We should take preventive action to protect the environment even if we are not completely sure of the harm

(3) Industries can pollute if it helps the economy grow

(4) Environmental protection is needed only when people complain

పర్యావరణ పరిరక్షణలో 'జాగ్రత్త సూత్రం' (Precautionary Principle) అంటే ఏమిటి ?

(1) పర్యావరణానికి హాని జరిగిందని శాస్త్రీయంగా పూర్తిగా నిరూపించిన తర్వాత మాత్రమే చర్యలు తీసుకోవాలి

(2) హానికి పూర్తి నిర్ధారణ లేకపోయినా పర్యావరణాన్ని కాపాడటానికి ముందస్తు చర్యలు తీసుకోవాలి

(3) ఆర్థిక వృద్ధి కోసం పరిశ్రమలు కాలుష్యం చేయవచ్చు

(4) ప్రజలు ఫిర్యాదు చేసినపుడు మాత్రమే పర్యావరణ రక్షణ అవసరం

49. The Sustainable Development Goals (SDGs) set by the UN wants to

(1) Trade around the world only

(2) Get rid of poverty, take care of the environment and make sure everyone has peace and plenty

(3) Boost industry growth without caring about the environment

(4) Only help wealthy countries

ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (SDGs) యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి ?

(1) ప్రపంచ వాణిజ్యాన్ని మాత్రమే ప్రోత్సహించడం

(2) పేదరికాన్ని నిర్మూలించడం, భూమిని సంరక్షించడం మరియు అందరికీ శాంతి, శ్రేయస్సు కల్పించడం

(3) పర్యావరణాన్ని పట్టించుకోకుండా పారిశ్రామిక వృద్ధిని పెంచడం

(4) అభివృద్ధి చెందిన దేశాలకు మాత్రమే మద్దతు ఇవ్వడం

50. The Paris Climate Agreement (2015) mainly aims to

(1) Stop all industrial activities worldwide

(2) Limit global temperature rise to well below 2°C above pre-industrial levels

(3) Promote trade among developed nations

(4) Increase fossil fuel production for energy security

పారిస్ వాతావరణ ఒప్పందం (2015) యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటి ?

(1) ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామిక కార్యకలాపాలను నిలిపివేయడం

(2) భూమి ఉష్ణోగ్రతను పారిశ్రామిక యుగానికి ముందు స్థాయిలతో పోల్చి 2°C కంటే తక్కువగా ఉంచడం

(3) అభివృద్ధి చెందిన దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంచడం

(4) ఇంధన భద్రత కోసం జీవాష్మ ఇంధన ఉత్పత్తిని పెంచడం

**51.** Which of the following best explains the relationship between deforestation and biodiversity loss ?

(1) Deforestation increases soil fertility and helps species diversity

(2) Deforestation destroys natural habitats, leading to extinction of species and disruption of ecosystems

(3) Deforestation allows migration of species to urban regions where biodiversity improves

(4) Deforestation reduces carbon dioxide levels, protecting biodiversity

అడవుల నరికివేత (deforestation) మరియు జీవవైవిధ్య నష్టం (biodiversity loss) మధ్య ఉన్న సంబంధాన్ని సరైన విధంగా వివరించేది ఏది ?

(1) అడవుల నరికివేత నేల సారాన్ని పెంచి జీవవైవిధ్యాన్ని పెంచుతుంది

(2) అడవుల నరికివేత సహజ నివాసాలను ధ్వంసం చేస్తుంది, దీని వల్ల జాతులు అంతరించిపోవడం మరియు పర్యావరణ సమతుల్యత కోల్పోవడం జరుగుతుంది

(3) అడవుల నరికివేత వల్ల జీవజాతులు పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి జీవవైవిధ్యం మెరుగుపడుతుంది

(4) అడవుల నరికివేత కార్బన్ డయాక్సైడ్ స్థాయిలను తగ్గించి జీవవైవిధ్యాన్ని రక్షిస్తుంది

**52.** How can improper waste management, especially biomedical and e-waste, indirectly contribute to deforestation and biodiversity loss ?

(1) By providing organic fertilizers that help forest regeneration

(2) By releasing toxic substances into soil and water, damaging ecosystems and forcing land-use changes like deforestation

(3) By reducing industrial pollution and improving ecosystem balance

(4) By increasing green cover through waste-to-energy plants in forests

తప్పుడు వ్యర్థాల నిర్వహణ (waste management) ముఖ్యంగా జీవవైద్య వ్యర్థాలు (biomedical waste) మరియు ఇ-వ్యర్థాలు (e-waste), అడవుల నరికివేత (deforestation less), జీవవైవిధ్య (biodiversity) నష్టానికి ఎలా కారణమవుతాయి ?

(1) అవి అడవుల పునరుద్ధరణకు సహకరించే సేంద్రీయ ఎరువులను అందిస్తాయి

(2) అవి నేల మరియు నీటిలో విషపదార్థాలను విడుదల చేసి, పర్యావరణ వ్యవస్థలను దెబ్బతీస్తాయి, ఫలితంగా భూ ఉపయోగ మార్పులు మరియు అడవుల నరికివేత జరుగుతుంది

(3) అవి పారిశ్రామిక కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణ సమతుల్యతను మెరుగుపరుస్తాయి

(4) అవి అడవులలో వ్యర్థాలను ఇంధనంగా మార్చి పచ్చదనాన్ని పెంచుతాయి

53. What is the main goal of sustainable agriculture ?

(1) To increase crop yield using more chemical fertilizers and pesticides

(2) To clear forests for more agricultural land

(3) To produce food while protecting the environment and conserving resources for the future

(4) To depend only on imported food for national needs

సుస్థిర వ్యవసాయం (sustainable agriculture) యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటి ?

(1) ఎక్కువ ఎరువులు మరియు పురుగుమందులు వాడి దిగుబడిని పెంచడం

(2) మరిన్ని పంటలు వేసేందుకు అడవులను నరికి భూమిని పెంచడం

(3) పర్యావరణాన్ని సంరక్షిస్తూ, భవిష్యత్తు తరాలకు వనరులను కాపాడుతూ ఆహారాన్ని ఉత్పత్తి చేయడం

(4) దేశ అవసరాల కోసం పూర్తిగా దిగుమతి ఆహారంపై ఆధారపడడం

54. Which of the following is an example of renewable energy used in the energy transition ?

(1) Coal energy

(2) Diesel-based power

(3) Nuclear fission energy

(4) Solar and Wind energy

శక్తి మార్పు (energy transition) లో ఉపయోగించే పునరుత్పత్తి శక్తి (renewable energy) యొక్క ఉదాహరణ ఏమిటి ?

(1) బొగ్గు శక్తి

(2) డీజిల్ ఆధారిత విద్యుత్

(3) అణు విభజన (Nuclear fission) శక్తి

(4) సౌర (Solar) మరియు గాలి (Wind) శక్తి

55. Which of the following best describes the role of biotechnology in environmental sustainability ?

(1) Using genetically modified microbes and plants to reduce pollution and conserve natural resources

(2) Increasing the use of chemical fertilizers and pesticides

(3) Promoting deforestation for industrial development

(4) Producing more non-biodegradable plastics

పర్యావరణ సుస్థిరత (environmental sustainability) లో జీవసాంకేతిక శాస్త్రం (biotechnology) యొక్క పాత్ర ఏమిటి ?

(1) కాలుష్యాన్ని తగ్గించడానికి మరియు సహజ వనరులను సంరక్షించడానికి జన్యు మార్పు పొందిన సూక్ష్మ జీవులు మరియు మొక్కలను ఉపయోగించడం

(2) రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వినియోగాన్ని పెంచడం

(3) పారిశ్రామిక అభివృద్ధి కోసం అడవులను నరికి వేయడం

(4) కరుగని ప్లాస్టిక్ ఉత్పత్తులను పెంచడం

**56.** What is the main difference between Environmental Impact Assessment (EIA) and Life-Cycle Assessment (LCA) ?

(1) EIA focuses only on product design, while LCA focuses on project location

(2) EIA and LCA both focus only on air pollution levels

(3) EIA evaluates environmental impacts before a project starts, while LCA assesses impacts throughout the entire life of a product or process

(4) EIA is used for agricultural projects only, while LCA is used for industrial projects only

పర్యావరణ ప్రభావ మూల్యాంకనం (EIA) మరియు జీవన చక్ర మూల్యాంకనం (LCA) మధ్య ఉన్న ప్రధాన తేడా ఏమిటి ?

(1) EIA ఉత్పత్తి రూపకల్పనపై మాత్రమే దృష్టి పెడుతుంది, LCA ప్రాజెక్ట్ స్థలంపై దృష్టి పెడుతుంది

(2) EIA మరియు LCA రెండూ కేవలం గాలి కాలుష్యంపై మాత్రమే దృష్టి పెడతాయి

(3) EIA ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందు పర్యావరణ ప్రభావాలను అంచనా వేస్తుంది LCA ఉత్పత్తి లేదా ప్రక్రియ యొక్క మొత్తం జీవితకాలంలో ప్రభావాలను విశ్లేషిస్తుంది

(4) EIA వ్యవసాయ ప్రాజెక్టులకు మాత్రమే, LCA పారిశ్రామిక ప్రాజెక్టులకు మాత్రమే ఉపయోగిస్తారు

**57.** How do Green Chemistry and Cleaner Production Technologies support the goals of EIA and LCA ?

(1) By promoting the use of hazardous chemicals for faster production

(2) By ignoring product life-cycle impacts and focusing only on profit

(3) By encouraging disposal of industrial waste into nearby water bodies

(4) By reducing waste generation, minimizing pollution and ensuring sustainability throughout a product's life cycle

పచ్చ రసాయనశాస్త్రం (Green Chemistry) మరియు శుభ్రమైన ఉత్పత్తి సాంకేతికతలు (Cleaner Production Technologies), EIA మరియు LCA లక్ష్యాలను ఎలా సాధిస్తాయి ?

(1) వేగంగా ఉత్పత్తి కోసం ప్రమాదకర రసాయనాలను ఉపయోగించడం ద్వారా

(2) ఉత్పత్తి జీవన చక్రాన్ని పక్కన బెట్టి లాభంపై మాత్రమే దృష్టి పెట్టడం ద్వారా

(3) పారిశ్రామిక వ్యర్థాలను సమీప జలాశయాల్లో పారబెట్టడం ద్వారా

(4) వ్యర్థ ఉత్పత్తిని తగ్గించడం, కాలుష్యాన్ని తగ్గించడం మరియు ఉత్పత్తి జీవిత చక్రం మొత్తం సుస్థిరతను నిర్ధారించడం ద్వారా

**58.** Which of the following statements correctly explains the purpose of the Environment (Protection) Act, 1986 in India ?

(1) It was enacted to promote industrial growth without any environmental restrictions.

(2) It focuses only on the protection of wildlife species and national parks.

(3) It provides a framework for protecting and improving the environment and controlling all forms of pollution.

(4) It was introduced to regulate forest revenue and timber trade.

భారతదేశంలో పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 (Environment Protection Act, 1986) యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి ?

(1) పర్యావరణ పరిమితులు లేకుండా పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించడం

(2) కేవలం వన్యప్రాణులు మరియు జాతీయ ఉద్యానవనాల సంరక్షణపై మాత్రమే దృష్టి పెట్టడం

(3) పర్యావరణాన్ని సంరక్షించడం, మెరుగుపరచడం మరియు అన్ని రకాల కాలుష్యాలను నియంత్రించడానికి చట్టపరమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం

(4) అడవి ఆదాయాలు మరియు కలప వ్యాపార నియంత్రణ కోసం ప్రవేశపెట్టడం

**59.** How can Artificial Intelligence (AI), Quantum Computing and Data Science together improve environmental monitoring and management ?

(1) By ignoring environmental data and focusing only on industrial profits

(2) By analysing large datasets to predict pollution levels, optimize resource use and simulate complex climate models

(3) By replacing traditional environmental policies with computer automation

(4) By promoting random deforestation to test satellite imagery accuracy

కృత్రిమ మేధస్సు (AI) క్వాంటం కంప్యూటింగ్ (Quantum Computing) మరియు డేటా సైన్స్ పర్యావరణ పర్యవేక్షణ మరియు నిర్వహణలో ఎలా సహాయపడతాయి ?

(1) పర్యావరణ డేటాను పక్కనబెట్టి పారిశ్రామిక లాభాలపై మాత్రమే దృష్టిపెట్టడం ద్వారా

(2) విస్తృత డేటాను విశ్లేషించి కాలుష్య స్థాయిలను అంచనా వేయడం, వనరుల వినియోగాన్ని మెరుగుపరచడం మరియు సంక్లిష్ట వాతావరణ నమూనాలను అనుకరించడం ద్వారా

(3) పర్యావరణ చట్టాలను తొలగించి కంప్యూటర్ ఆటోమేషన్‌ను ప్రోత్సహించడం ద్వారా

(4) ఉపగ్రహ చిత్రాల ఖచ్చితత్వాన్ని పరీక్షించడానికి యాదృచ్ఛికంగా అడవులను నరికివేయడం ద్వారా

**60.** Which of the following statements best differentiates between natural and manmade disasters ?

(1) Natural disasters are caused only by human negligence, while manmade disasters occur due to natural processes.

(2) Natural disasters originate from environmental or geological phenomena, whereas manmade disasters result from technological failures or human activities.

(3) Both natural and manmade disasters have identical causes but differ only in their economic impact.

(4) Manmade disasters occur suddenly, while natural disasters occur slowly over time.

క్రింది ప్రకటనల్లో దేనిది సహజ మరియు మానవసృష్టి విపత్తుల మధ్య తేడాను సరైన రీతిలో వివరిస్తుంది.

(1) సహజ విపత్తులు మానవ నిర్లక్ష్యంతోనే సంభవిస్తాయి, మానవసృష్టి విపత్తులు ప్రకృతి ప్రక్రియల వల్ల సంభవిస్తాయి

(2) సహజ విపత్తులు పర్యావరణం లేదా భూగర్భ సంఘటనల వల్ల సంభవిస్తాయి అయితే మానవసృష్టి విపత్తులు సాంకేతిక వైఫల్యాలు లేదా మానవ చర్యల వల్ల జరుగుతాయి.

(3) రెండు విపత్తులకూ కారణాలు ఒకటే కాని వాటి ఆర్థిక ప్రభావం మాత్రమే వేరుగా ఉంటుంది.

(4) మానవసృష్టి విపత్తులు ఒక్కసారిగా జరుగుతాయి, సహజ విపత్తులు కాలక్రమేణా జరుగుతాయి.

**61.** Which of the following statements best reflects the functional role of the Andhra Pradesh State Disaster Management Authority (APSDMA) as per the Disaster Management Act (2005) ?

(1) APSDMA is a voluntary non-governmental organization primarily engaged in post-disaster relief fund distribution.

(2) APSDMA functions as the apex state-level statutory body responsible for formulating policies, approving state disaster management plans and coordinating with the NDMA and district authorities for prevention, mitigation and preparedness activities.

(3) APSDMA operates under the Ministry of Environment and Forests, implementing pollution-control and climate-change programs.

(4) APSDMA deals only with man-made disasters such as industrial accidents and excludes natural disasters from its jurisdiction.

విపత్తు నిర్వహణ చట్టం, 2005 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అధికారం (APSDMA) యొక్క ప్రధాన విధి ఏమిటి ?

(1) APSDMA అనేది విపత్తుల తర్వాత నిధులు పంపిణీ చేసే స్వచ్ఛంద సంస్థ.

(2) APSDMA రాష్ట్ర స్థాయిలోని సర్వోన్నత చట్టబద్ధ సంస్థ, ఇది విపత్తు నివారణ, తగ్గింపు మరియు సిద్ధతకు సంబంధించిన విధానాలు రూపొందించడం రాష్ట్ర విపత్తు ప్రణాళికలను ఆమోదించడం మరియు NDMA తో పాటు జిల్లా అధికారులతో సమన్వయం చేయడం వంటి బాధ్యతలను నిర్వర్తిస్తుంది.

(3) APSDMA పర్యావరణ మరియు అటవీ శాఖ కింద పనిచేస్తూ కాలుష్య నియంత్రణ కార్యక్రమాలను అమలు చేస్తుంది.

(4) APSDMA పరిశ్రమల ప్రమాదాల వంటి మానవసృష్టి విపత్తులకే సంబంధించి పనిచేస్తుంది ; సహజ విపత్తులను పరిగణనలోకి తీసుకోదు.

62. Identify the correct relationship between the geographical regions of Andhra Pradesh and their predominant disaster vulnerabilities.

(1) Coastal Andhra experiences frequent droughts, whereas Rayalaseema is highly prone to cyclones and storm surges

(2) Both Rayalaseema and Coastal Andhra experience identical disaster profiles dominated by landslides

(3) Coastal districts such as Srikakulam, Vizianagaram and Nellore are highly prone to cyclones and floods, while Rayalaseema districts like Anantapur and Kurnool are more susceptible to droughts due to arid climate and low rainfall

(4) The entire state of Andhra Pradesh is equally vulnerable to all types of natural disasters without any regional variation

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని భౌగోళిక ప్రాంతాలు మరియు వాటి ప్రధాన విపత్తుల సున్నితత్వాల మధ్య సరైన సంబంధాన్ని గుర్తించండి.

(1) తీర ఆంధ్రా ప్రాంతంలో కరువు ఎక్కువగా వస్తుంది, రాయలసీమ తుఫానులు మరియు సముద్ర అలల వల్ల ఎక్కువగా ప్రభావితమవుతుంది

(2) రాయలసీమ మరియు తీర ఆంధ్రా రెండింటికీ ఒకే విధమైన భూసారాల వర్షాల కారణంగా సమానమైన విపత్తులు వస్తాయి

(3) శ్రీకాకుళం, విజయనగరం, నెల్లూరు వంటి తీర జిల్లాలు తుఫానులు మరియు వరదలకు ఎక్కువగా గురవుతాయి, కాగా అనంతపురం, కర్నూలు వంటి రాయలసీమ జిల్లాలు కరువులకు అధికంగా సున్నితంగా ఉంటాయి

(4) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం సమానంగా అన్ని రకాల సహజ విపత్తులకు గురవుతుంది ; ప్రాంతాలవారీగా ఎటువంటి తేడా లేదు

63. Which of the following statements correctly identifies the institutional hierarchy and primary responsibilities of the National Disaster Management Authority (NDMA) and the National Institute of Disaster Management (NIDM) as established under the Disaster Management Act, 2005 ?

(1) NDMA operates under the Ministry of Science and Technology, while NIDM functions as a state-level training body.

(2) NDMA, chaired by the Prime Minister of India, is responsible for national policy and coordination, whereas NIDM serves as the apex national institute for training, capacity building and research under NDMA's guidance.

(3) NIDM is the policy-making authority and NDMA executes on-ground disaster operations.

(4) Both NDMA and NIDM are private organizations functioning independently of the Government of India.

విపత్తు నిర్వహణ చట్టం, 2005 (NDMA) ప్రకారం జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ మరియు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (NIDM) యొక్క ప్రముఖ బాధ్యతలు మరియు పరిపాలనా స్థాయి క్రింది వాటిలో ఏది సరైనది ?

(1) NDMA విజ్ఞాన సాంకేతిక మంత్రిత్వశాఖ కింద పనిచేస్తుంది, NIDM రాష్ట్ర స్థాయి శిక్షణ సంస్థగా ఉంది.

(2) NDMA భారతదేశ ప్రధానమంత్రిని అధ్యక్షుడిగా కలిగి జాతీయ విధానాలు మరియు సమన్వయానికి బాధ్యత వహిస్తుంది, ఇక NIDM శిక్షణ సామర్థ్యాభివృద్ధి మరియు పరిశోధనల కోసం జాతీయ స్థాయి కేంద్రంగా NDMA మార్గదర్శకత్వంలో పనిచేస్తుంది.

(3) NIDM విధానాలు రూపొందిస్తుంది, NDMA విపత్తు నిర్వహణ కార్యక్రమాలను అమలు చేస్తుంది.

(4) NDMA మరియు NIDM రెండూ ప్రభుత్వానికి స్వతంత్రంగా పనిచేసే ప్రైవేట్ సంస్థలు.

**64.** Which of the following correctly matches the stages of the disaster management cycle with their primary focus areas ?

(1) Pre-disaster – relief activities; During-disaster – preparedness; Post-disaster – prevention

(2) Pre-disaster – reconstruction; During-disaster – awareness creation; Post-disaster – early warning

(3) Pre-disaster – rescue operations; During-disaster – policy formation; Post-disaster – forecasting

(4) Pre-disaster – preparedness and mitigation; During-disaster – emergency response; Post-disaster – recovery and rehabilitation

క్రింది వాటిలో ఏది విపత్తు నిర్వహణ చక్రంలోని దశలను వాటి ప్రధాన కార్యాచరణలతో సరైన రీతిలో అనుసంధానిస్తుంది ?

(1) విపత్తు ముందు – సహాయక కార్యక్రమాలు ; విపత్తు సమయంలో – సిద్ధత ; విపత్తు తర్వాత – నివారణ

(2) విపత్తు ముందు – పునర్నిర్మాణం ; విపత్తు సమయంలో – అవగాహన కార్యక్రమాలు ; విపత్తు తర్వాత – హెచ్చరిక వ్యవస్థ

(3) విపత్తు ముందు – రక్షణ చర్యలు ; విపత్తు సమయంలో – విధాన రూపకల్పన ; విపత్తు తర్వాత – అంచనా నివేదికలు

(4) విపత్తు ముందు – సిద్ధత మరియు తగ్గింపు చర్యలు ; విపత్తు సమయంలో – తక్షణ స్పందన మరియు రక్షణ చర్యలు ; విపత్తు తర్వాత – పునరుద్ధరణ మరియు పునర్నిర్మాణం

**65.** In earthquake studies, which of the following statements best distinguishes magnitude from intensity ?

(1) Magnitude depends on human perception, while intensity is instrument-based

(2) Magnitude is measured by the energy released at the focus, whereas intensity refers to the degree of shaking and damage observed at different places

(3) Magnitude varies from place to place, but intensity remains the same everywhere

(4) Both magnitude and intensity describe the same property of an earthquake

భూకంప పరిశోధనలో మ్యాగ్నిట్యూడ్ మరియు ఇంటెన్సిటీ మధ్య తేడాను క్రింది ప్రకటనల్లో ఏది సరైన రీతిలో వివరిస్తుంది ?

(1) మ్యాగ్నిట్యూడ్ మానవ అనుభూతిపై ఆధారపడి ఉంటుంది, ఇంటెన్సిటీ పరికరాల ద్వారా కొలుస్తారు

(2) మ్యాగ్నిటూడ్ అంటే భూకంప కేంద్రంలో విడుదలైన శక్తి, ఇంటెన్సిటీ అంటే భిన్న ప్రదేశాలలో కనిపించే కంపనం మరియు నష్టస్థాయి

(3) మ్యాగ్నిట్యూడ్ ప్రదేశానుసారం మారుతుంది కానీ ఇంటెన్సిటీ స్థిరంగా ఉంటుంది

(4) రెండూ ఒకే లక్షణాన్ని వివరిస్తాయి

66. Which of the following States of India was badly affected by Titli Cyclone in 2018 ?

(1) Andhra Pradesh

(2) Gujarat

(3) Tamilnadu

(4) Kerala

2018 లో సంభవించిన తిత్లి తుఫాను వల్ల తీవ్రంగా నష్టపోయిన భారతదేశంలోని రాష్ట్రం ఏది ?

(1) ఆంధ్రప్రదేశ్

(2) గుజరాత్

(3) తమిళనాడు

(4) కేరళ

67. Which of the following combinations correctly lists major causes of floods in India ?

(1) Heavy rainfall, poor drainage, deforestation and dam failure

(2) High temperature, low humidity and groundwater recharge

(3) Glacier melting, windstorms and desertification

(4) River sedimentation and ocean acidification

భారతదేశంలో వరదలకు ప్రధాన కారణాలు క్రింది వాటిలో ఏ కలయికలో సరిగ్గా ఇవ్వబడ్డాయి ?

(1) భారీ వర్షాలు, నీటి నిల్వ సౌకర్యాల లోపం, అరణ్యాల నరికివేత మరియు ఆనకట్టల వైఫల్యం

(2) అధిక ఉష్ణోగ్రత, తక్కువ ఆర్ద్రత మరియు భూగర్భ జలాల పునరుద్ధరణ

(3) హిమానినదాలు కరగడం, గాలివానలు మరియు ఎడారీకరణ

(4) నది పూడికలు మరియు సముద్ర ఆమ్లీకరణ

**68.** Which is one of the long-term ecological and economic consequences of recurrent droughts ?

(1) Increase in soil fertility and forest cover

(2) Depletion of groundwater, land degradation and rural migration

(3) Rapid industrial growth in drought-affected areas

(4) High rainfall leading to flood risk

తరచుగా కరువులు సంభవించడం వల్ల కలిగే దీర్ఘకాలిక పర్యావరణ మరియు ఆర్థిక ప్రభావం ఏది ?

(1) నేల సారవంతత మరియు అటవీ విస్తీర్ణం పెరగడం

(2) భూగర్భ జలాల తగ్గుదల, భూమి క్షీణత, గ్రామీణ వలసలు పెరగడం

(3) కరువు ప్రాంతాల్లో వేగవంతమైన పారిశ్రామిక వృద్ధి

(4) అధిక వర్షపాతం వల్ల వరద ప్రమాదం పెరగడం

**69.** The 1984 Bhopal Gas Tragedy was primarily caused by the accidental release of which toxic gas ?

(1) Chlorine Gas

(2) Carbon Monoxide

(3) Methyl Isocyanate (MIC)

(4) Ammonia

1984 భోపాల్ గ్యాస్ ప్రమాదం ఏ విషపూరిత వాయువు లీక్ కావడం వలన జరిగింది ?

(1) క్లోరిన్ వాయువు

(2) కార్బన్ మొనాక్సైడ్

(3) మిథైల్ ఇసోసయనేట్ (MIC)

(4) అమ్మోనియా

**70.** When wind speed in a tropical storm exceeds 119 km/h, it is officially called a

(1) Depression

(2) Deep Depression

(3) Cyclonic Storm

(4) Severe Cyclone

ఉష్ణమండల తుఫానులో గాలి వేగం 119 కి.మీ./గంట దాటినప్పుడు దానిని అధికారికంగా ఏమని పిలుస్తారు ?

(1) డిప్రెషన్

(2) డీప్ డిప్రెషన్

(3) సైక్లోనిక్ స్టార్మ్

(4) తీవ్ర తుఫాను

71. Which of the following statements best shows the link between education and long-term disaster mitigation ?

(1) Education only helps in post-disaster relief operations

(2) Technical education has no role in community safety

(3) Awareness campaigns delay immediate relief measures

(4) Educated communities are more likely to follow land-use rules and early warning instructions

విద్య మరియు దీర్ఘకాలిక విపత్తు తగ్గింపు చర్యల మధ్య సంబంధాన్ని క్రింది ప్రకటనల్లో ఏది సరైన రీతిలో వివరిస్తుంది ?

(1) విద్య కేవలం విపత్తు అనంతర సహాయక చర్యల్లో మాత్రమే ఉపయోగపడుతుంది

(2) సాంకేతిక విద్యకు సమాజ భద్రతలో పాత్ర లేదు

(3) అవగాహన కార్యక్రమాలు తక్షణ సహాయక చర్యలను ఆలస్యం చేస్తాయి

(4) విద్యావంతమైన సమాజాలు భూ వినియోగ నియమాలు మరియు ముందుస్తు హెచ్చరికలను మరింత క్రమశిక్షణగా అనుసరిస్తాయి

72. During Cyclone Hudhud (2014), APSDMA's quick coordination between meteorological alerts and district administration helped minimize casualties. Which underlying principle of disaster governance does this reflect ?

(1) Proactive risk governance integrating early warning with preparedness

(2) Reactive management focused on post-disaster relief

(3) Centralized control limiting local participation

(4) Emergency planning limited to infrastructure rebuilding

2014 లో హుద్‌హుద్ తుఫాను సమయంలో, వాతావరణ హెచ్చరికలు మరియు జిల్లా పరిపాలన మధ్య APSDMA సమన్వయం ప్రాణ నష్టాన్ని తగ్గించింది. ఇది విపత్తు పరిపాలనలోని ఏ మూల సూత్రాన్ని ప్రతిబింబిస్తుంది ?

(1) ముందస్తు హెచ్చరికలను సిద్ధతతో సమన్వయం చేసే ప్రోఆక్టివ్ రిస్క్ గవర్నెన్స్

(2) విపత్తు అనంతర సహాయక చర్యలపై మాత్రమే దృష్టి పెట్టే ప్రతిస్పందనాత్మక నిర్వహణ

(3) స్థానిక భాగస్వామ్యాన్ని పరిమితం చేసే కేంద్రీకృత నియంత్రణ

(4) మౌలిక వసతుల పునర్నిర్మాణానికి మాత్రమే పరిమితమైన అత్యవసర ప్రణాళిక

**73.** A drought-prone district in Rayalaseema adopted a watershed-based community resilience project. After five years, groundwater levels improved, but crop yield remained stagnant. Which factor is most likely responsible for the partial success ?

(1) Excessive rainfall disrupted irrigation plans

(2) Watershed model was not implemented scientifically

(3) Drought intensity reduced, but project lacked long-term monitoring

(4) Community ignored crop diversification and soil management

రాయలసీమలోని ఒక కరువు ప్రభావిత జిల్లా, వాటర్‌షెడ్ ఆధారిత సమాజ స్థైర్య ప్రాజెక్ట్‌ను అమలు చేసింది. ఐదేళ్ల తర్వాత భూగర్భ జల స్థాయి పెరిగినా పంట ఉత్పత్తి స్థిరంగా ఉంది. ఈ పాక్షిక విజయం వెనుక అత్యంత సాధ్యమైన కారణం ఏమిటి ?

(1) అధిక వర్షపాతం నీటి పారుదల ప్రణాళికను దెబ్బతీసింది

(2) వాటర్‌షెడ్ నమూనా శాస్త్రీయంగా అమలు కాలేదు

(3) కరువు తీవ్రత తగ్గినా దీర్ఘకాల పర్యవేక్షణ లోపించింది

(4) సమాజం పంట వైవిధ్యీకరణ మరియు నేల సంరక్షణ చర్యలను నిర్లక్ష్యం చేసింది

**74.** The main objective of disaster management is to

(1) Eliminate disasters completely

(2) Reduce loss of life and property

(3) Stop natural processes

(4) Control climate

విపత్తు నిర్వహణ ప్రధాన లక్ష్యం

(1) విపత్తులను పూర్తిగా తొలగించడం

(2) ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించడం

(3) సహజ ప్రక్రియలను ఆపడం

(4) వాతావరణాన్ని నియంత్రించడం

**75.** Which organisation is responsible for disaster management at the National level in India ?

(1) ISRO

(2) NDMA

(3) WHO

(4) IMD

భారతదేశంలో జాతీయ స్థాయిలో విపత్తు నిర్వహణకు బాధ్యత వహించే సంస్థ

(1) ఇస్రో

(2) ఎన్‌డిఎంఎ

(3) డబ్ల్యుహెచ్ఓ

(4) ఐఎండి


**Direction (Q. No. 76 and 77) :**

Study the following Pie chart carefully and answer the questions given below :

Cost estimated by a family in renovation of their house for different works is given in the chart. Total cost estimation is Rs. 3,60,000.

**సూచన (ప్రశ్న సంఖ్య 76 మరియు 77) :**

ఛార్ట్‌ను జాగ్రత్తగా పరిశీలించి క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములిమ్ము. ఒక కుటుంబం తమ ఇంటి పునరుద్ధరణ కోసం ఖర్చు అంచనా వేసింది. అంచనావేసిన మొత్తం ఖర్చు రూ. 3,60,000.




**76.** During the process of renovation, the family actually incurs interior design expenditure of Rs. 52,200. The interior design expenditure incurred by the family is what percent increased of total estimated cost in it ?

(1) 3.6 (2) 2.7 (3) 1.5 (4) 0.8

పునరుద్ధరణ ప్రక్రియలో కుటుంబమునకు ఇంటీరియర్ డిజైన్ ఖర్చు రూ. 52,200 అయినది. దీనిపై వెచ్చించిన ఖర్చు మొత్తం అంచనా ఖర్చు శాతంలో ఎంత పెరిగింది ?

(1) 3.6 (2) 2.7 (3) 1.5 (4) 0.8

**77.** What is the difference between the amount estimated by the family in elevation and wood polishing ?

(1) Rs. 6,800 (2) Rs. 5,600 (3) Rs. 3,800 (4) Rs. 3,600

ఎలివేషన్ మరియు వుడ్ పాలిషింగ్‌పై కుటుంబం అంచనావేసిన ఖర్చులో తేడా ఎంత ?

(1) Rs. 6,800 (2) Rs. 5,600 (3) Rs. 3,800 (4) Rs. 3,600

**78.** If the mean of a set of observations $x_1, x_2, ..., x_{10}$ is 30, then the mean of $x_1 + 2, x_2 + 4, ...., x_{10} + 20$ is

(1) 42 (2) 40 (3) 41 (4) 52

$x_1, x_2, ..., x_{10}$ అను పరిశీలనల సమితి యొక్క సగటు 30 అయిన $x_1 + 2, x_2 + 4, ...., x_{10} + 20$ ల సగటు

(1) 42 (2) 40 (3) 41 (4) 52

**79.** If $\sum_{i=1}^{15}(x_i - 5) = 30$ and $\sum_{i=1}^{15}(x_i - 5)^2 = 75$, then standard deviation of 15 observations is

(1) 1 (2) 2 (3) 3 (4) $3/2$

$\sum_{i=1}^{15}(x_i - 5) = 30$ మరియు $\sum_{i=1}^{15}(x_i - 5)^2 = 75$, అయిన 15 పరిశీలనల ప్రామాణిక విచలనం

(1) 1 (2) 2 (3) 3 (4) $3/2$

**80.** The median of $x + 4, x - 7/2, x - 5/2, x - 3, x - 2, x + 1/2, x - 1/2$ and $x + 5$ is ________ $(x > 0)$.

(1) $x - 3$ (2) $x - 1/2$ (3) $x - 5/4$ (4) $x - 2$

$x + 4, x - 7/2, x - 5/2, x - 3, x - 2, x + 1/2, x - 1/2$ మరియు $x + 5$ ల మధ్యగతం ________ $(x > 0)$.

(1) $x - 3$ (2) $x - 1/2$ (3) $x - 5/4$ (4) $x - 2$

**81.** The arithmetic mean of 8 observations was calculated as 48. In doing so, an observation was wrongly taken as 91 for 19. What will be the correct mean ?

(1) 32 (2) 34 (3) 36 (4) 39

ఎనిమిది పరిశీలనల అంకగణిత సగటు 48 గా గణించారు. అందులో ఒక పరిశీలన 19 కి బదులుగా 91 తీసుకున్నారు. సరైన సగటు ఎంత ?

(1) 32 (2) 34 (3) 36 (4) 39

**82.** The consecutive even numbers are such that if the first is divided by 4, the second is divided by 3, the third by 7, the sum of the quotients is 39. Find the smallest number.

(1) 32 (2) 48 (3) 52 (4) 56

3 వరుస సరి సంఖ్యలలో మొదటి సంఖ్య 4 తో, రెండవ సంఖ్య 3 తో మూడవ సంఖ్య 7 తో భాగించబడిన వాటి భాగఫలముల మొత్తం 39 అయిన చిన్న సంఖ్యను కనుగొనండి.

(1) 32 (2) 48 (3) 52 (4) 56

**Direction (Q. No. 83 and 84) :**

Answer the questions based on Pie charts.

Chart 1 – Shows the distribution by value of top 6 suppliers of rice is 2025.

Chart 2 – Shows the distribution by quantity of top 6 suppliers of rice in 2025.

The total value is Rs. 5,988 millions.

The total quantity is 998 million tonnes. A.P. – Andhra Pradesh, T.N. – Tamil Nadu, Ke – Kerala, Ka – Karnataka, Ma – Maharashtra, Orissa – Orissa

**సూచన (ప్రశ్న సంఖ్య 83 మరియు 84) :**

ఛార్ట్స్ ఆధారంగా ప్రశ్నలకు సమాధనాలివ్వండి.

ఛార్ట్ 1 – 2025 సం॥లో 6 అగ్ర సరఫరాదారులు సరఫరా చేసిన బియ్యం విలువల శాతాలను తెలియచేస్తున్నది. మొత్తం సరఫరా చేసిన బియ్యం విలువ Rs. 5,988 మిలియన్లు.

ఛార్ట్ 2 – 2025 సం॥లో 6 అగ్ర సరఫరాదారులు సరఫరా చేసిన బియ్యం పరిమాణం శాతాలను తెలియజేస్తున్నది. మొత్తం సరఫరా చేసిన బియ్యం పరిమాణం 998 మిలియన్ టన్నులు ఇందులో A.P. – ఆంధ్రప్రదేశ్ ; T.N. – తమిళనాడు; Ke – కేరళ; Ka – కర్ణాటక; Ma – మహారాష్ట్ర ; ఒరిస్సా – ఒరిస్సా




Chart – 1




Chart – 2

**83.** Which State has highest average price ?

(1) Maharashtra (2) Orissa

(3) Karnataka (4) Andhra Pradesh

అత్యధిక సగటు ధర కలిగిన రాష్ట్రమేది ?

(1) మహారాష్ట్ర (2) ఒరిస్సా

(3) కర్ణాటక (4) ఆంధ్రప్రదేశ్

**84.** The average price for Andhra Pradesh is (Million Rs. per 1 ton)

(1) 4 (2) 5 (3) 6 (4) 7

ఆంధ్రప్రదేశ్ సరఫరాదారుల సగటు ధర ఎంత ? (మిలియన్ రూ. 1 టన్నుకు)

(1) 4 (2) 5 (3) 6 (4) 7

**85.** In an examination, 76% of candidates passed in Physics and 72% passed in Mathematics, 10% failed in both subjects. If 16240 candidates passed in both subjects. How many students appeared for the exams ?

(1) 32000 (2) 38000 (3) 28000 (4) 16240

ఒక పరీక్షలో, 76% అభ్యర్థులు భౌతిక శాస్త్రంలో, 72%, అభ్యర్థులు గణితశాస్త్రంలో సఫలీకృతులైనారు. 10% మంది రెండు సబ్జెక్టులలో ఫెయిలయ్యారు. 16240 మంది అభ్యర్థులు రెండు సబ్జెక్టులలో సఫలమైనారు. పరీక్షకు ఎంత మంది హాజరయ్యారు ?

(1) 32000 (2) 38000 (3) 28000 (4) 16240

**Direction (Q. No. 86 and 87) :**

Answer the questions based on the table given below. There are Army, Navy and Airforce examinations. Number of candidates attended the above examinations, from different cities of India and the number qualified is given in the table (A = appeared ; Q = qualified).

**సూచన (ప్రశ్న సంఖ్య 86 మరియు 87) :**

ఇవ్వబడిన పట్టిక ఆధారంగా ప్రశ్నలకు సమాధానాలివ్వండి. సైన్యం, నౌకాదళం మరియు వైమానిక దళ పరీక్షలు ఉన్నాయి. భారత దేశంలోని వివిధ నగరాల నుండి పై పరీక్షలకు హాజరైన అభ్యర్థుల సంఖ్య మరియు అర్హత సాధించిన అభ్యర్థుల సంఖ్య ఇవ్వబడినాయి (A = హాజరైనవారు ; Q = అర్హతసాధించినవారు).

| Cities / Wings | Punjab | | Delhi | | Bombay | | Hyderabad | | Vishakhapatnam | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | A | Q | A | Q | A | Q | A | Q | A | Q |
| Army | 9500 | 840 | 9200 | 1050 | 8450 | 920 | 9200 | 980 | 8800 | 1020 |
| Navy | 6400 | 780 | 8800 | 1020 | 7800 | 890 | 8750 | 1010 | 9750 | 1250 |
| Airforce | 8100 | 950 | 9500 | 1240 | 8700 | 980 | 9700 | 1200 | 8950 | 0995 |

**86.** What is the average percentage of candidates qualified for Navy over the candidates appeared ?

(1) 11.32 (2) 11.93 (3) 12.36 (4) 12.92

హాజరైన అభ్యర్థులలో నేవీకి అర్హత సాధించిన అభ్యర్థుల సగటు శాతం ?

(1) 11.32 (2) 11.93 (3) 12.36 (4) 12.92

**87.** What is the approximate percentage of total number of qualified candidates from all wings together over from Delhi ?

(1) 11 (2) 12 (3) 13 (4) 14

అన్ని విభాగాల్లో అర్హత సాధించిన మొత్తం అభ్యర్థుల్లో ఢిల్లీకి చెందిన అభ్యర్థుల శాతం సుమారుగా ఎంత ?

(1) 11 (2) 12 (3) 13 (4) 14

**88.** The average age of a class of 50 students and a teacher reduces by 0.7 years if we exclude the teacher. If the initial average is 18 years, find the age of teacher.

(1) 45 (2) 48 (3) 53 (4) 53 years 7 months

ఒక తరగతిలోని 50 మంది విద్యార్థులు మరియు టీచర్ సగటు వయసు టీచర్ వయసు తీసివేసిన తరువాత 0.7 సంవత్సరాలు తగ్గింది. ప్రారంభ సగటు 18 సంవత్సరాలు అయిన టీచర్ వయసు ఎంత ?

(1) 45 (2) 48 (3) 53 (4) 53 సం॥ 7 నెలలు

**89.** A person covers ¾th of his journey by car at 80 km/h, half of the remainder by auto at 20 km/h and the rest by cycle at 10 km/h. Find the average speed during the entire journey.

(1) 30 km/h (2) 32.5 km/h (3) 35.5 km/h (4) 36.2 km/h

ఒక వ్యక్తి తను ప్రయాణించాల్సిన దూరంలో ¾ వ భాగాన్ని కారులో 80 km/h వేగంతో, మిగిలిన దూరంలో సగభాగాన్ని auto లో 20 km/h వేగంతో, మిగిలిన దూరాన్ని 10 km/h వేగంతో సైకిల్‌లో ప్రయాణించి గమ్య స్థానాన్ని చేరాడు. అయితే అతని సరాసరి వేగం ఎంత ?

(1) 30 km/h (2) 32.5 km/h (3) 35.5 km/h (4) 36.2 km/h

**90.** For a unimodal data, the mode is 62, median is 58 then its arithmetic mean is

(1) 45 (2) 50 (3) 56 (4) 58

ఏకరూప బాహుళకం గల దత్తాంశం యొక్క బాహుళకం 62, మధ్యగతం 58 అయిన దత్తాంశం యొక్క అంకగణితం

(1) 45 (2) 50 (3) 56 (4) 58

**91.** The total income of the country divided by its total population is called

(1) National Income (2) Per Capita Income

(3) Gross National Product (4) Real Income

దేశం మొత్తం ఆదాయాన్ని దాని మొత్తం జనాభాతో భాగించినపుడు వచ్చే దానిని ఏమి అంటారు ?

(1) జాతీయ ఆదాయం (2) తలసరి ఆదాయం

(3) స్థూల జాతీయోత్పత్తి (4) వాస్తవ ఆదాయం

92. Report published by UNDP which compares countries based on educational levels of people, health status and per capita income, is

(1) Human Population Report

(2) Human Education Report

(3) Human Quality Report

(4) Human Development Report

ప్రజల విద్యా స్థాయిలు, ఆరోగ్య స్థితి మరియు తలసరి ఆదాయం ఆధారంగా దేశాలను పోల్చి UNDP ప్రచురించిన నివేదిక.

(1) మానవ జనాభా నివేదిక (Human Population Report)

(2) మానవ విద్య నివేదిక (Human Education Report)

(3) మానవ నాణ్యత నివేదిక (Human Quality Report)

(4) మానవ అభివృద్ధి నివేదిక (Human Development Report)

93. Gross Domestic Product is defined as

(1) It is the value of goods and services produced during a year

(2) It is the value of all final goods and services produced within a country during a particular year

(3) The sum of the incomes that all individuals in the economy earned in a given year

(4) It is the sum of the expenditure by firms on new plant and equipment

స్థూల దేశీయోత్పత్తిని ఇలా నిర్వచించారు.

(1) ఇది ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేయబడిన వస్తువులు మరియు సేవల విలువ

(2) ఇది ఒక నిర్దిష్ట సంవత్సరంలో ఒక దేశంలో ఉత్పత్తి చేయబడిన అన్ని తుది వస్తువులు మరియు సేవల విలువ

(3) ఆర్థిక వ్యవస్థలోని అన్ని వ్యక్తులు ఇచ్చిన ఒక సంవత్సరంలో సంపాదించిన ఆదాయాల మొత్తం

(4) ఇది కొత్త ప్లాంట్ మరియు పరికరాలపై సంస్థలు చేసిన ఖర్చు మొత్తం

94. In India, who will issue currency notes on behalf of the Central Government ?

(1) RBI
(2) SEBI
(3) Commercial Bank
(4) NABARD

భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం తరపున కరెన్సీ నోట్లను ఎవరు జారీ చేస్తారు ?

(1) భారతీయ రిజర్వ్ బ్యాంకు
(2) సెబి
(3) వాణిజ్య బ్యాంకు
(4) నాబార్డ్

**95.** The Second Five Year Plan was based on a modified Soviet Model. What was that model ?

(1) Wage Goods Model

(2) Gadgil Model

(3) Mahalanobis Model

(4) CELP Planning Model

రెండవ పంచవర్ష ప్రణాళిక సవరించిన సోవియట్ నమూనాపై ఆధారపడింది. ఆ నమూనా ఏది ?

(1) వేతన వస్తువుల నమూనా

(2) గాడ్గిల్ నమూనా

(3) మహాల్నోబిస్ నమూనా

(4) CELP ప్రణాళిక నమూనా

**96.** Which city in AP is being developed as Global AI hub ?

(1) Kurnool

(2) Amaravati

(3) Vijayawada

(4) Visakhapatnam

AP లో గ్లోబల్ AI హబ్‌గా అభివృద్ధి చేస్తున్న నగరం ఏది ?

(1) కర్నూలు

(2) అమరావతి

(3) విజయవాడ

(4) విశాఖపట్నం

**97.** How many Sutralu (Guiding Principles) were proposed to help achieve the goals of Swarna Andhra Vision 2047 ?

(1) Only 5

(2) Only 9

(3) Only 10

(4) Only 7

స్వర్ణ ఆంధ్రవిజన్ 2047 లక్ష్యాలను సాధించడంలో సహాయపడటానికి ఎన్ని సూత్రాలు (మార్గదర్శక సూత్రాలు) ప్రతిపాదించబడ్డాయి ?

(1) కేవలం 5

(2) కేవలం 9

(3) కేవలం 10

(4) కేవలం 7

**98.** What is the primary economic target set for Andhra Pradesh under the Swarna Andhra @ 2047 vision by the year 2047 ?

(1) Rs. 308 Lakh crore economy

(2) Rs. 100 Lakh crore economy

(3) Rs. 500 Lakh crore economy

(4) Rs. 200 Lakh crore economy

స్వర్ణ ఆంధ్ర @ 2047 విజన్ కింద 2047 సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్‌కు నిర్దేశించిన ప్రధాన ఆర్థిక లక్ష్యం ఏమిటి ?

(1) రూ. 308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థ

(2) రూ. 100 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థ

(3) రూ. 500 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థ

(4) రూ. 200 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థ

**99.** Which sector is characterized by small and scattered units which are largely outside the control of the government ?

(1) Organised sector
(2) Unorganised sector
(3) Both organised and unorganised sectors
(4) Public sector

ప్రభుత్వ నియంత్రణకు వెలుపల ఉన్న చిన్న మరియు చెల్లాచెదురుగా ఉన్న యూనిట్లు ఏ రంగం క్రిందకు వస్తాయి ?

(1) వ్యవస్థీకృత రంగం
(2) అసంఘటిత రంగం
(3) వ్యవస్థీకృత మరియు అసంఘటిత రంగాలు రెండూ
(4) ప్రభుత్వ రంగం

**100.** Who is known as the 'Father of Indian Planning' ?

(1) Jawaharlal Nehru
(2) P. C. Mahalanobis
(3) Dadabhai Naoroji
(4) V. K. R. V. Rao

భారత ప్రణాళికా పితామహుడుగా ఎవరు ప్రసిద్ధులు ?

(1) జవహర్‌లాల్ నెహ్రూ
(2) పి. సి. మహలనోబిస్
(3) దాదాభాయ్ నౌరోజీ
(4) వి. కె. ఆర్. వి. రావు

**101.** Planning Commission of India was established in

(1) 1947 (2) 1950 (3) 1951 (4) 1955

భారత ప్రణాళిక సంఘం స్థాపించబడిన సంవత్సరం

(1) 1947 (2) 1950 (3) 1951 (4) 1955

**102.** Disguised unemployment is mainly found in

(1) Industry (2) Services (3) Agriculture (4) Banking

ప్రచ్ఛన్న నిరుద్యోగం ప్రధానంగా ఎక్కడ కనిపిస్తుంది ?

(1) పరిశ్రమ (2) సేవలు (3) వ్యవసాయం (4) బ్యాంకింగ్

**103.** Per Capita Income is obtained by

(1) GDP ÷ Population
(2) National Income ÷ Population
(3) Savings ÷ Population
(4) Exports ÷ Imports

ప్రతి వ్యక్తికి ఆదాయం లెక్కించే విధానం

(1) జిడిపీ ÷ జనాభా
(2) జాతీయ ఆదాయం ÷ జనాభా
(3) పొదుపు ÷ జనాభా
(4) ఎగుమతులు ÷ దిగుమతులు

**104.** Green Revolution mainly increased the production of

(1) Pulses
(2) Oil seeds
(3) Wheat and Rice
(4) Cotton

పచ్చ విప్లవం (Green Revolution) ప్రధానంగా పెంచిన ఉత్పత్తులు

(1) పప్పుదినుసులు
(2) నూనె గింజలు
(3) గోధుమలు, బియ్యం
(4) పత్తి

**105.** NITI Aayog was established in

(1) 2012 (2) 2014 (3) 2015 (4) 2016

నీతి అయోగ్ స్థాపించబడిన సంవత్సరం

(1) 2012 (2) 2014 (3) 2015 (4) 2016

**106.** In certain code IMTITJU is written as TMIIUJT. How is TEMPREMP written in that code ?

(1) METERPM
(2) METRPME
(3) ETRMMEP
(4) MTERPME

ఒక నిర్దిష్ట కోడ్ ప్రకారం IMTITJU ను TMIIUJT గా వ్రాశారు. అదే కోడ్ ప్రకారం TEMPREMP ను ఎలా వ్రాస్తారు ?

(1) METERPM
(2) METRPME
(3) ETRMMEP
(4) MTERPME

**107.** If blue is written as green, green is written as red, red is written as yellow, yellow is written as black and black is written as white then what is the color of turmeric ?

(1) Yellow
(2) White
(3) Black
(4) Red

ఒక నిర్దిష్ట కోడ్ ప్రకారం blue ను green గా, green ను red గా, red ను yellow గా, yellow ను black గా మరియు black ను white గా వ్రాస్తే, ఆ కోడ్ ప్రకారం పసుపు (turmeric) యొక్క రంగు ఏది ?

(1) Yellow
(2) White
(3) Black
(4) Red

**108.** Identify the game which is different from others :

Cricket, Baseball, Football, Billiards, Badminton

(1) Baseball
(2) Football
(3) Billiards
(4) Cricket

క్రింద ఇచ్చిన క్రీడలలో భిన్నమైనదాన్ని గుర్తించండి.

Cricket, Baseball, Football, Billiards, Badminton

(1) Baseball
(2) Football
(3) Billiards
(4) Cricket

**109.** If ÷ denotes –, × denotes +, – denotes ×, + denotes ÷, then 28 × 12 + 4 ÷ 6 – 4 = ?

(1) 4 (2) 1 (3) 6 (4) 7

÷ గుర్తు – ను సూచిస్తే, × గుర్తు + ను సూచిస్తే, – గుర్తు × ను సూచిస్తే, + గుర్తు ÷ ను సూచిస్తే, అప్పుడు 28 × 12 + 4 ÷ 6 – 4 = ?

(1) 4 (2) 1 (3) 6 (4) 7

**110.** The table represents the expenditure of a company (in thousand rupees) per annum over the given year. What is the average amount of salary per year which the company has to pay during these four years ?

| Year | Salary | Transport | Interest | Tax |
|---|---|---|---|---|
| 2020 | 200 | 90 | 3 | 80 |
| 2021 | 250 | 100 | 2.5 | 100 |
| 2022 | 300 | 120 | 3 | 70 |
| 2023 | 350 | 130 | 3.5 | 80 |

(1) Rs. 2,75,000 (2) Rs. 2,80,000

(3) Rs. 2,85,000 (4) Rs. 2,90,000

క్రింద ఇచ్చిన పట్టికలో ఒక కంపెనీ నాలుగు సంవత్సరాలపాటు ప్రతి సంవత్సరం (వేల రూపాయలలో) చేసిన ఖర్చును చూపించారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో కంపెనీ ప్రతి సంవత్సరం చెల్లించాల్సిన సగటు జీతం ఎంత ?

| సంవత్సరం | జీతం | రవాణ | వడ్డీ | పన్ను |
|---|---|---|---|---|
| 2020 | 200 | 90 | 3 | 80 |
| 2021 | 250 | 100 | 2.5 | 100 |
| 2022 | 300 | 120 | 3 | 70 |
| 2023 | 350 | 130 | 3.5 | 80 |

(1) Rs. 2,75,000 (2) Rs. 2,80,000

(3) Rs. 2,85,000 (4) Rs. 2,90,000

**111.** Study the following table and answer the following question. What is the ratio of the total number of male students to that of the female students who opted for biology in schools A and B together ?

| School Name | Total Number of Students | Percentage enrolled students who opted for biology | Ratio of Male to Female students who opted for biology |
|---|---|---|---|
| A | 900 | 30% | 7:8 |
| B | 400 | 38% | 9:10 |
| C | 100 | 24% | 5:19 |
| D | 800 | 18% | 5:7 |

(1) 38:31 (2) 21:38 (3) 31:28 (4) 31:38

క్రింద ఇచ్చిన పట్టికను అధ్యయనం చేసి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. A మరియు B పాఠశాలలలో జీవశాస్త్రం (biology) ఎంపిక చేసిన పురుష విద్యార్థుల మొత్తం సంఖ్యకు, అదే పాఠశాలలలో జీవశాస్త్రం ఎంపిక చేసిన మహిళా విద్యార్థుల మొత్తం సంఖ్యకు నిష్పత్తి ఎంత?

| పాఠశాల పేరు | మొత్తం విద్యార్థుల సంఖ్య | జీవశాస్త్ర (biology) ఎంపిక చేసిన విద్యార్థుల శాతం | జీవశాస్త్రం ఎంపిక చేసిన పురుష : మహిళా విద్యార్థుల నిష్పత్తి |
|---|---|---|---|
| A | 900 | 30% | 7:8 |
| B | 400 | 38% | 9:10 |
| C | 100 | 24% | 5:19 |
| D | 800 | 18% | 5:7 |

(1) 38:31 (2) 21:38 (3) 31:28 (4) 31:38

**112.** If January 8, 2004 was a Thursday, then what day of the week is January 11, 2005 ?

(1) Sunday (2) Monday (3) Tuesday (4) Wednesday

2004 జనవరి 8 గురువారం అయితే, 2005 జనవరి 11 వారంలో ఏ రోజు వస్తుంది ?

(1) ఆదివారం (2) సోమవారం (3) మంగళవారం (4) బుధవారం

**113.** A class has 50 students with average weight of 45 kgs. Out of these there are 30 girls with average weight of 42.5 kgs. What is the average weight of boys ?

(1) 38.75 (2) 48.75 (3) 58.75 (4) 68.75

ఒక తరగతిలో 50 మంది విద్యార్థులు ఉన్నారు. వారి సగటు బరువు 45 కిలోగ్రాములు. అందులో 30 మంది అమ్మాయిల సగటు బరువు 42.5 కిలోగ్రాములు. అయితే అబ్బాయిల సగటు బరువు ఎంత ?

(1) 38.75 (2) 48.75 (3) 58.75 (4) 68.75

**114.** If the median and mean of a data are respectively 30.5 and 26.2 then the mode is

(1) 31.2 (2) 35.1 (3) 40.4 (4) 39.1

ఒక డేటా యొక్క మాధ్యమము (Median) మరియు సగటు (Mean) వరుసగా 30.5 మరియు 26.2 అయితే, ఆ డేటా యొక్క బాహుళకం (Mode) ఎంత ?

(1) 31.2 (2) 35.1 (3) 40.4 (4) 39.1

**115.** Eight boxes are kept one above the other. The red box is kept between the white and pink boxes. The indigo box is kept between black and green boxes. The green box is kept immediately above the white box which is box number four from below. Seven boxes are kept above the yellow box. Where is the blue box kept ?

(1) Below the indigo box
(2) Between the black and yellow boxes
(3) Below the black box
(4) Above the black box

ఎనిమిది పెట్టెలను ఒకదానిపై ఒకటి ఉంచారు. ఎరుపు పెట్టె, తెలుపు మరియు గులాబీ పెట్టెల మధ్యలో ఉంచబడింది. నీలి (ఇండిగో) పెట్టె, నలుపు మరియు ఆకుపచ్చ పెట్టెల మధ్యలో ఉంచబడింది. ఆకుపచ్చ పెట్టె, తెలుపు పెట్టెకు వెంటనే పై భాగంలో ఉంచబడింది; తెలుపు పెట్టె కింద నుండి నాలుగవ పెట్టె. పసుపు పెట్టెకు పై భాగంలో ఏడు పెట్టెలు ఉన్నాయి. అయితే నీలం (బ్లూ) పెట్టె ఎక్కడ ఉంచబడింది ?

(1) ఇండిగో పెట్టె కింద
(2) నలుపు పెట్టె మరియు పసుపు పెట్టె మధ్యలో
(3) నలుపు పెట్టె కింద
(4) నలుపు పెట్టె పైన

**116.** P, Q, X, Y and Z have different heights. Q is taller than X but shorter than P. X is taller than Y. Z is taller than Y. More than two people are taller than Z. How many people are taller than Y ?

(1) 4 (2) 3 (3) 2 (4) 1

P, Q, X, Y మరియు Z లకు వేర్వేరు ఎత్తులు ఉన్నాయి. Q, X కంటే పొడవుగా కానీ P కంటే తక్కువగా ఉన్నాడు. X, Y కంటే పొడవుగా ఉన్నాడు. Z కూడా Y కంటే పొడవుగా ఉన్నాడు. Z కంటే పొడవుగా ఇద్దరికి మించిన వ్యక్తులు ఉన్నారు. అయితే Y కంటే పొడవుగా ఉన్న వ్యక్తులు ఎంతమంది ?

(1) 4 (2) 3 (3) 2 (4) 1

**117.** What is the variance of the following data ?

| Class Interval | 4 – 8 | 8 – 12 | 12 – 16 | 16 – 20 |
|---|---|---|---|---|
| Frequency | 3 | 6 | 4 | 7 |

(1) 13 (2) 19 (3) 16 (4) 15

క్రింద ఇవ్వబడిన డేటాకు విచలనం (variance) ఎంత ?

| Class Interval | 4 – 8 | 8 – 12 | 12 – 16 | 16 – 20 |
|---|---|---|---|---|
| Frequency | 3 | 6 | 4 | 7 |

(1) 13 (2) 19 (3) 16 (4) 15

**118.** A person puts one coin at 1'O clock, two coins at 2'O clock, 3 coins at 3'O clock and so on in a box. Then the number of coins he has put in the box between 6.30 am to 6.30 pm in a day is

(1) 78 (2) 60 (3) 42 (4) 25

ఒక వ్యక్తి 1 గంటకు 1 నాణెం, 2 గంటలకు 2 నాణేలు, 3 గంటలకు 3 నాణేలు ఇలా ఒక పెట్టెలో వేస్తున్నాడు. అయితే ఒక రోజులో ఉదయం 6.30 నుంచి సాయంత్రం 6.30 వరకు అతను పెట్టెలో వేసిన మొత్తం నాణేల సంఖ్య ఎంత ?

(1) 78 (2) 60 (3) 42 (4) 25

**119.** The mean of 99 employees out of 100 employees is Rs. 50. If the salary of $100^{th}$ employee is Rs. 49.50 more than the average mean salary of 100 employees, then the mean (average) of all the employees, is

(1) 50.50 (2) 50 (3) 49.50 (4) 49

100 మంది ఉద్యోగుల్లో 99 మంది ఉద్యోగుల సగటు జీతం రూ. 50. 100 వ ఉద్యోగి జీతం 100 మంది ఉద్యోగుల సగటు జీతం కంటే రూ. 49.50 ఎక్కువగా ఉంది. అయితే మొత్తం 100 మంది ఉద్యోగుల సగటు (mean) జీతం ఎంత ?

(1) 50.50 (2) 50 (3) 49.50 (4) 49

**120.** If PRIVATE is coded as 1234567 and RISK is coded as 2398, then RIVETS is coded as

(1) 234679 (2) 243769 (3) 234769 (4) 234976

PRIVATE ను 1234567 గా RISK ను 2398 గా కోడ్ చేస్తే, అదే కోడ్ ప్రకారం RIVETS ను ఎలా వ్రాస్తారు ?

(1) 234679 (2) 243769 (3) 234769 (4) 234976

**121.** Marathas occupied Gujarat during the period of which Peshwa ?

(1) Raja Gangadhar Rao (2) Balaji Vishwanath
(3) Balaji Baji Rao (4) Baji Rao – II

మరాఠాలు గుజరాత్‌ను ఏ పేశ్వా పాలన కాలంలో ఆక్రమించారు ?

(1) రాజా గంగాధర్ రావు (2) బాలాజీ విశ్వనాథ్
(3) బాలాజీ బాజీ రావు (4) బాజీ రావు – II

**122.** Who was the ruler of the Delhi when Portuguese made their entry into India ?

(1) Sikandar Lodi (2) Ibrahim Lodi
(3) Bahlul Lodi (4) Babar Lodi

పోర్చుగీసు వారు భారత్‌లో ప్రవేశించిన సమయంలో ఢిల్లీ పాలకుడు ఎవరు ?

(1) సికందర్ లోడి (2) ఇబ్రాహీం లోడి
(3) బహ్లూల్ లోడి (4) బాబర్ లోడి

123. Who was the governor general during the time of second Anglo-Mysore battle ?
(1) Lord Cornwallis
(2) Warren Hastings
(3) Sir John Shore
(4) Weslley

రెండవ ఆంగ్లో-మైసూరు యుద్ధం జరిగిన సమయంలో గవర్నర్ జనరల్ ఎవరు ?
(1) లార్డ్ కార్న్‌వాలీస్
(2) వారెన్ హేస్టింగ్స్
(3) సర్ జాన్ షోర్
(4) వెస్లీ

124. "Treaty of Mungi – Shevagaon" was agreed upon between
(1) The Marathas and The Nizam
(2) The Marathas and The English
(3) The Nizam and The English
(4) The Nizam and The Hyder Ali

"ముంగి – షేవాగావ్ ఒప్పందం" ఎవరి మధ్య కుదిరింది ?
(1) మరాఠాలు మరియు నిజాం
(2) మరాఠాలు మరియు ఇంగ్లీషువారు
(3) నిజాం మరియు ఇంగ్లీషువారు
(4) నిజాం మరియు హైదర్ అలీ

125. According to the Civil (local) Marriage Act, 1872, what is the marriageable age for the girl and boy ?
(1) 18 and 14
(2) 15 and 19
(3) 18 and 21
(4) 14 and 18

1872 సివిల్ (లోకల్) మ్యారేజ్ చట్టం ప్రకారం, వివాహానికి అమ్మాయికి మరియు అబ్బాయికి నిర్ణయించిన కనీస వయస్సు ఎంత ?
(1) 18 మరియు 14
(2) 15 మరియు 19
(3) 18 మరియు 21
(4) 14 మరియు 18

126. Responsible governments were introduced in provinces/states after dismantling dual rule/administration through which Act ?
(1) Indian Government Act, 1935
(2) Indian Council Act, 1909
(3) Indian Council Act, 1892
(4) Indian Government Act, 1919

ద్వంద్వ పాలనను (Dual Rule/Administration) రద్దు చేసి, ప్రావిన్సులు/రాష్ట్రాలలో బాధ్యతాయుత ప్రభుత్వాలను ప్రవేశపెట్టిన చట్టం ఏది ?
(1) భారత ప్రభుత్వ చట్టం, 1935
(2) భారత కౌన్సిల్ చట్టం, 1909
(3) భారత కౌన్సిల్ చట్టం, 1892
(4) భారత ప్రభుత్వ చట్టం, 1919

127. Which governor general eased the entry of British investors and traders into India without any problems ?
(1) William Bentink
(2) Dalhousie
(3) Canning
(4) Curzon

బ్రిటీష్ పెట్టుబడిదారులు మరియు వ్యాపారులు ఎటువంటి అడ్డంకులు లేకుండా భారతదేశంలో ప్రవేశించేందుకు సులభతరం చేసిన గవర్నర్ జనరల్ ఎవరు ?
(1) విలియం బెంటిక్
(2) డల్హౌసీ
(3) కానింగ్
(4) కర్జన్

**128.** Who worked three times as the Chairman of Indian National Congress and was called as its grandfather ?

(1) Pandit Jawaharlal Nehru (2) Dadabhai Naoroji
(3) Govind Ranade (4) A. O. Hume

భారత జాతీయ కాంగ్రెస్‌కు మూడు సార్లు అధ్యక్షుడిగా (Chairman/President) పనిచేసి, 'కాంగ్రెస్ పితామహుడు' గా పిలువబడిన వ్యక్తి ఎవరు ?

(1) పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ (2) దాదాభాయ్ నౌరోజీ
(3) గోవింద రనాడె (4) ఎ. ఓ. హ్యూమ్

**129.** Who presided over the Nagpur Congress Session in 1891 ?

(1) Nyapathi Subba Rao (2) Venkata Subbarayudu
(3) P. Anandacharyulu (4) P. Rangaiah Naidu

1891 లో నాగపూర్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించిన వ్యక్తి ఎవరు ?

(1) న్యాపతి సుబ్బారావు (2) వెంకట సుబ్బారాయుడు
(3) పి. ఆనందాచార్యులు (4) పి. రంగయ్య నాయుడు

**130.** The first State formed on linguistic basis after independence was

(1) Maharashtra (2) Orissa
(3) Madhya Pradesh (4) Andhra Pradesh

భాషాపరమైన ప్రాతిపదికపై స్వాతంత్ర్యం తరువాత ఏర్పడిన తొలి రాష్ట్రం ఏది ?

(1) మహారాష్ట్ర (2) ఒరిస్సా
(3) మధ్యప్రదేశ్ (4) ఆంధ్రప్రదేశ్

**131.** The French factory in Andhra Pradesh was established at

(1) Motupalli (2) Machilipatnam (3) Narsapur (4) Vishakapatnam

ఆంధ్రప్రదేశ్‌లో ఫ్రెంచ్ వారి వాణిజ్య కేంద్రం (ఫ్యాక్టరీ) ఎక్కడ స్థాపించబడింది ?

(1) మోటుపల్లి (2) మచిలీపట్నం (3) నర్సాపూర్ (4) విశాఖపట్నం

**132.** In the State of Andhra Pradesh, Ryotwari System was first introduced in

(1) Rayalaseema (2) Coastal Andhra
(3) Sarcar Region (4) North Sarcar Region

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రయిత్వారీ విధానం (Ryotwari System) తొలిసారిగా ఎక్కడ ప్రవేశపెట్టబడింది ?

(1) రాయలసీమ (2) కోస్తా ఆంధ్ర
(3) సర్కార్ ప్రాంతం (4) ఉత్తర సర్కార్ ప్రాంతం

**133.** In the Indian Constitution which article empowers governor to appoint Anglo Indian Members ?
(1) Article 229 (2) Article 331 (3) Article 333 (4) Article 227

భారత రాజ్యాంగంలోని ఏ అధికరణ (Article) ప్రకారం గవర్నర్‌కు ఆంగ్లో-ఇండియన్ సభ్యులను నియమించే అధికారం ఉంది ?
(1) అధికరణ 229 (2) అధికరణ 331 (3) అధికరణ 333 (4) అధికరణ 227

**134.** Who is the president of apex council which monitors the Godavari and Krishna water management boards ?
(1) Andhra Pradesh Chief Minister (2) Telangana Chief Minister
(3) Central Water Resource Minister (4) Central Home Minister

గోదావరి మరియు కృష్ణా జల నిర్వహణ బోర్డులను పర్యవేక్షించే అపెక్స్ కౌన్సిల్‌కు అధ్యక్షుడు ఎవరు ?
(1) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి (2) తెలంగాణా ముఖ్యమంత్రి
(3) కేంద్ర జల వనరుల మంత్రి (4) కేంద్ర హోం మంత్రి

**135.** In which district was the first Adi Andhra Session held ?
(1) Krishna (2) Prakasham (3) Guntur (4) Khammam

మొదటి ఆది ఆంధ్ర సభ (Adi Andhra Session) ఏ జిల్లాలో జరిగింది ?
(1) కృష్ణా జిల్లా (2) ప్రకాశం జిల్లా (3) గుంటూరు జిల్లా (4) ఖమ్మం జిల్లా

**136.** Who among the following has got authority under our constitution to provide a joint service commission for a group of states ?
(1) The president (2) The parliament
(3) The Council of Ministers (4) The Prime Minister

మన రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాల సమూహానికి (group of states) సంయుక్త సేవా కమిషన్ (Joint service commission) ఏర్పాటు చేసే అధికారం ఎవరికుంది ?
(1) రాష్ట్రపతి (2) పార్లమెంట్
(3) మంత్రివర్గం (4) ప్రధానమంత్రి

**137.** The chairman and members of NHRC are appointed by
(1) The Prime Minister (2) The President
(3) The Chief Justice of India (4) The Home Minister

జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC) యొక్క అధ్యక్షుడు మరియు సభ్యులను ఎవరు నియమిస్తారు ?
(1) ప్రధానమంత్రి (2) రాష్ట్రపతి
(3) భారత ప్రధాన న్యాయమూర్తి (4) కేంద్ర హోం మంత్రి

**138.** Right to property belongs to which one of the following categories.
(1) Legal Right (2) Fundamental Right
(3) Human Right (4) Natural Right

ఆస్తి హక్కు (Right to property) క్రింది వాటిలో ఏ వర్గానికి చెందుతుంది ?
(1) న్యాయ హక్కు (2) ప్రాథమిక హక్కు
(3) మానవ హక్కు (4) సహజ హక్కు

**139.** Which article empowers the individual to move to supreme court directly for violation of any fundamental right ?

(1) Article 15 (2) Article 19 (3) Article 32 (4) Article 36

ఏదైనా ప్రాథమిక హక్కు ఉల్లంఘించబడినపుడు వ్యక్తి నేరుగా సుప్రీం కోర్టును ఆశ్రయించేందుకు అధికారం ఇచ్చే అధికరణ ఏది ?

(1) అధికరణ 15 (2) అధికరణ 19 (3) అధికరణ 32 (4) అధికరణ 36

**140.** Which Parliamentary Committee is known as the "Ombudsmen" ?

(1) Public Account Committee
(2) Petitions Committee
(3) Committee on Subordinate Legislation
(4) Estimates Committee

విచారణాధికారి (Ombudsmen) గా పిలవబడే పార్లమెంటరీ కమిటీ ఏది ?

(1) పబ్లిక్ అకౌంట్స్ కమిటీ
(2) పిటిషన్స్ కమిటి
(3) సబ్‌ఆర్డినేట్ లెజిస్లేషన్ కమిటీ
(4) ఎస్టిమేట్స్ కమిటీ

**141.** What is the NABARD'S primary role ?

(1) To provide term loans to State Cooperative Banks
(2) To assist state governments for share capital contribution
(3) To act as refinance institution
(4) None of the above

నాబార్డ్ (NABARD) యొక్క ప్రధాన పాత్ర ఏమిటి ?

(1) రాష్ట్ర సహకార బ్యాంకులకు టర్మ్ లోన్లు ఇవ్వడం
(2) షేర్ క్యాపిటల్ వాటా కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయం చేయడం
(3) పునర్విత్తరణ సంస్థగా పనిచేయడం
(4) పైవేవీ కాదు

**142.** Where has the SBI inaugurated the country's first overseas banking unit (OBU) ?

(1) Bengaluru (2) Hyderabad (3) Chennai (4) Mumbai

దేశంలో తొలి ఓవర్సీస్ బ్యాంకింగ్ యూనిట్ (OBU) ను ఎస్‌బీఐ (SBI) ఎక్కడ ప్రారంభించింది ?

(1) బెంగళూరు (2) హైదరాబాద్ (3) చెన్నై (4) ముంబై

**143.** To prevent scams in Indian Capital Market, the government has assigned regulatory powers to ?

(1) RBI (2) SBI (3) ICICI (4) SEBI

భారత మూలధన మార్కెట్ మోసాలు (scams) జరగకుండా నివారించడానికి, ప్రభుత్వం నియంత్రణాధికారాలను ఏ సంస్థకు అప్పగించింది ?

(1) RBI (2) SBI (3) ICICI (4) SEBI

**144.** The place where bankers meet and settle their mutual claims and accounts is known as

(1) Treasury (2) Clearing House
(3) Collection Centre (4) Dumping Ground

బ్యాంకర్లు పరస్పరం తమ క్లెయిమ్స్ మరియు ఖాతాలను పరిష్కరించుకునే స్థలాన్ని ఏమని అంటారు ?

(1) ఖజానా (2) క్లియరింగ్ హౌస్
(3) కలెక్షన్ సెంటర్ (4) డంపింగ్ గ్రౌండ్

**145.** Operation blackboard aims at

(1) Promoting adult literacy
(2) Providing education to urban slum dwellers
(3) Opening of new schools, especially for female children
(4) Providing primary education in an educationally backward area

ఆపరేషన్ బ్లాక్‌బోర్డు (Operation blackboard) లక్ష్యం ఏమిటి ?

(1) వయోజన సాక్షరతను ప్రోత్సహించడం
(2) పట్టణ స్లమ్ వాసులకు విద్య అందించడం
(3) ప్రత్యేకంగా బాలికల కోసం కొత్త పాఠశాలలను ప్రారంభించడం
(4) విద్యాపరంగా వెనుకబడిన ప్రాంతాలలో ప్రాథమిక విద్య అందించడం

**146.** Integrated Rural Development Program envisages

(1) Self-employment programme for the rural poor
(2) To take over the functions of the erstwhile agricultural credit
(3) To help scheduled castes and tribes with adequate credit facility
(4) Assistance to poor rural families to come up above the poverty line

సమగ్ర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం (Integrated Rural Development Program-IRDP) ఏమి లక్ష్యంగా ఉంచుకుంది ?

(1) గ్రామీణ పేదల కోసం స్వయం ఉపాధి కార్యక్రమం
(2) మునుపటి వ్యవసాయ క్రెడిట్ శాఖ విధులను స్వాధీనం చేసుకోవడం
(3) షెడ్యూల్డ్ కులాలు మరియు తెగలకు తగిన క్రెడిట్ సౌకర్యాలు అందించడం
(4) పేద గ్రామీణ కుటుంబాలు పేదరిక రేఖకు పైగా ఎదగడానికి సహాయం చేయడం

**147.** A key objective of the Talliki Vandanam Scheme is to reduce the burden of schooling cost, thus improving

(1) The Gross Domestic Product (GDP)
(2) The Gross Enrollment Ratio (GER)
(3) Admission rate in Government Schools
(4) Increase of literacy rate in students

తల్లికి వందనం పథకం (Talliki Vandanam Scheme) యొక్క ముఖ్య ఉద్దేశ్యం పాఠశాల ఖర్చుల భారాన్ని తగ్గించడం ద్వారా ఏ అంశాన్ని మెరుగుపరచడం ?

(1) స్థూల దేశీయోత్పత్తి
(2) స్థూల చేరిక నిష్పత్తి
(3) ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల రేటు
(4) విద్యార్థుల సాక్షరత రేటు పెంపు

**148.** Nation wide mobile number portability has been operational form

(1) July $9^{th}$ 2015
(2) July $7^{th}$ 2015
(3) July $5^{th}$ 2015
(4) July $3^{rd}$ 2015

దేశ వ్యాప్తంగా మొబైల్ నంబర్ పోర్టబిలిటీ (Nation wide mobile number portability) ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది ?

(1) జూలై 9, 2015
(2) జూలై 7, 2015
(3) జూలై 5, 2015
(4) జూలై 3, 2015

**149.** Rashtriya Avishkar Abhiyan launched on $9^{th}$ July 2015 by

(1) Sri Narendra Modi
(2) Sri Pranab Mukherjee
(3) Sri APJ Abdul Kalam
(4) Sri Raghuram Rajan

రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ (Rashtriya Avishkar Abhiyan) ను 9 జూలై 2015 న ఎవరు ప్రారంభించారు ?

(1) శ్రీ నరేంద్ర మోదీ
(2) శ్రీ ప్రణబ్ ముఖర్జీ
(3) శ్రీ ఎ. పి. జె. అబ్దుల్ కలాం
(4) శ్రీ రఘురాం రాజన్

**150.** Sampada is a facility for e-registration of property documents launched by which State ?

(1) Gujarat
(2) West Bengal
(3) Madhya Pradesh
(4) New Delhi

ఆస్తి పత్రాల ఈ–రిజిస్ట్రేషన్ కోసం ప్రారంభించిన 'సంపద (Sampada)' సౌకర్యాన్ని ఏ రాష్ట్రం ప్రారంభించింది ?

(1) గుజరాత్
(2) పశ్చిమ బెంగాల్
(3) మధ్యప్రదేశ్
(4) న్యూ ఢిల్లీ

SPACE FOR ROUGH WORK

**SPACE FOR ROUGH WORK**

SPACE FOR ROUGH WORK